# పెన్ పవర్

12 YEARS PEN POWER JOURNEY 2014 - 2026 ప్రశ్నించడం మన హక్కు

విశాఖపట్నం | హైదరాబాద్ | ఉభయ గోదావరి | ఎన్. టీ. ఆర్ | గుంటూరు | ప్రకాశం | నెల్లూరు | తిరుపతి | చిత్తూరు | కడప

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 1 సంచిక :275 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : తిరుపతి ఆదివారం 11 అక్టోబర్ 2026 వెల : 5/-రూ ॥

VOLUME :1 ISSUE :275 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : TIRUPATI SUN 11 OCTOBER 2026 PRICE : 5/- RS

Simultaneously Published form Tirupati, Chittoor,Srikakulam,Ongole,Visakhapatnam,Kakinada,West Godavari,Bapatla,Narasarao Peta, Ongole, SPSR Nellore, Tirupati, YSR Kadapa,Circulated by : manyam,Vizianagaram,East Godavari, Eluru,Guntur,Kurnool,Anantapur


## విజయవాడలో టెన్షన్.. షర్మిలను హౌస్ అరెస్ట్ చేసిన పోలీసులు




- ‘చలో రాజ్‌భవన్’ కార్యక్రమాన్ని అడ్డుకునేందుకే ఈ చర్యలు
- సీఈసీ రాజీనామా కోరుతూ ఇండియా కూటమి నిరసన
- కార్యక్రమానికి అనుమతి లేదని స్పష్టం చేసిన పోలీసులు

పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (ఏపీసీసీ) అధ్యక్షురాలు వైఎస్ షర్మిలను పోలీసులు గృహనిర్బంధం చేశారు. గన్నవరం సమీపంలోని కేసరపల్లిలో

- మిగతా 2లో

## ల్యాండ్ పూలింగ్ జరుగుతున్న గ్రామాల్లో స్థానిక ఎన్నికలను పెండింగ్ లో పెడుతున్నాం



- అమరావతి నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని నారాయణ ఆదేశాలు
- అక్టోబర్ 2028 నాటికి రాజధాని పూర్తి చేయడమే లక్ష్యమని వెల్లడి
- ఐకానిక్ టవర్ల పనులను పరిశీలించిన మంత్రి నారాయణ

పెన్ పవర్ డెస్క్:ఏపీ రాజధాని అమరావతి నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని, ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు 2028 అక్టోబరు నాటికి పూర్తి చేయడమే లక్ష్యమని రాష్ట్ర మంత్రి నారాయణ స్పష్టం చేశారు. ఆయన రాజధాని ప్రాంతంలో పర్యటించి, ఐకానిక్ టవర్ల నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం

- మిగతా 2లో

# స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లు ఖరారు..

## ఏపీ కేబినెట్ కీలక నిర్ణయం

- రాజీవ్ రంజన్ మిశ్రా కమిషన్ సిఫార్సులకు కేబినెట్ ఆమోదం
- పలు పదవులకు 24 శాతం నుంచి 35 శాతం వరకు రిజర్వేషన్లు
- కూటమి పక్షాల ద్వారా 34 శాతతం సీట్లు బీసీలకు కేటాయిస్తామని హామీ



పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి బీసీ రిజర్వేషన్లపై చంద్రబాబు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. చంద్రబాబు అధ్యక్షతన ఈరోజు జరిగిన కేబినెట్ సమావేశంలో... రాజీవ్ రంజన్ మిశ్రా కమిషన్ చేసిన సిఫార్సులకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది.

కేబినెట్ ఆమోదించిన వివరాల ప్రకారం... స్థానిక సంస్థల్లో వివిధ పదవులకు కొత్త బీసీ రిజర్వేషన్ల శాతాలను ఖరారు చేశారు. ఇందులో మేయర్లకు 35.29 శాతం, మున్సిపల్ ఛైర్‌పర్సన్లకు 33.02 శాతం, పట్టణ వార్డు సభ్యులకు 32.78 శాతం రిజర్వేషన్లు వర్తిస్తాయి. అలాగే, సర్పంచ్‌లకు 27.95 శాతం, ఎంపీటీసీలకు 25.55 శాతం, ఎంపీపీలు, జెడ్పీటీసీలకు 24.60 శాతం చొప్పున కోటా కేటాయించారు. జెడ్పీ ఛైర్‌పర్సన్లకు మాత్రం 23.08 శాతం రిజర్వేషన్లు అమలు చేయనున్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్న ప్రభుత్వ ప్రతిపాదనను సుప్రీంకోర్టు తిరస్కరించిన నేపథ్యంలో ఈ నిర్ణయం ప్రాధాన్యత సంతరించుకుంది. కోర్టు తీర్పును గౌరవిస్తూ, నిబంధనలకు అనుగుణంగా బీసీలకు లబ్ధి చేకూర్చేలా ఈ రిజర్వేషన్లను ఖరారు చేసినట్లు మంత్రులు తెలిపారు. గత ప్రభుత్వం అమలు చేసిన రిజర్వేషన్ల కన్నా ఇవి మెరుగ్గా ఉన్నాయని వారు పేర్కొన్నారు. చట్టపరంగా రిజర్వేషన్లు అందిస్తూనే, కూటమి పక్షాల మధ్య సీట్ల పంపకాల ద్వారా మొత్తం మీద 34 శాతం ప్రయోజనం బీసీలకు దక్కేలా చూస్తామని ప్రభుత్వం స్పష్టం చేసింది.




# జగన్‌కు ఈడీ షాక్..

## అక్రమాస్తుల కేసులపై హైకోర్టును ఆశ్రయించిన ఏజెన్సీ

- జగన్ అక్రమాస్తుల కేసులపై తెలంగాణ హైకోర్టులో ఈడీ పిటిషన్
- రోజువారీ విచారణ జరపాలని పిటిషన్‌లో అభ్యర్థన
- దశాబ్దకాలంగా సీబీఐ కోర్టులో పెండింగ్‌లో ఉన్న కేసులు
- విచారణకు జగన్ వ్యక్తిగతంగా హాజరు కావాలని వినతి

ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి సంబంధించిన అక్రమాస్తుల కేసుల విచారణను వేగవంతం చేయాలని కోరుతూ ‘ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్’ (ఈడీ) తెలంగాణ హైకోర్టును ఆశ్రయించింది. ఈ కేసుల్లో రోజువారీ విచారణ జరిపి, త్వరితగతిన పరిష్కరించేలా ఆదేశాలు ఇవ్వాలని ఈడీ తన పిటిషన్‌లో అభ్యర్థించింది.సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఈ కేసులకు సంబంధించి ఈడీ దాఖలు చేసిన తొమ్మిది చార్జిషీట్లు దాదాపు దశాబ్ద కాలంగా సీబీఐ ప్రత్యేక కోర్టులో పెండింగ్‌లో ఉన్నాయని ఈడీ తెలిపింది. నిందితులు దాఖలు చేసిన డిశ్చార్జ్ పిటిషన్లు పరిష్కారం కాకపోవడం వల్లే విచారణ ముందుకు సాగడం లేదని పేర్కొంది. విచారణకు జగన్‌తో పాటు ఇతర నిందితులంతా వ్యక్తిగతంగా హాజరయ్యేలా ఆదేశించాలని కూడా ఉన్నత న్యాయస్థానాన్ని కోరింది.గత కొన్నేళ్లుగా ఈ కేసుల్లో ప్రత్యేక కోర్టుల విచారణ, ఉన్నత న్యాయస్థానాల్లో సవాళ్లు వంటి పలు న్యాయపరమైన ప్రక్రియలు కొనసాగుతూనే ఉన్నాయి. తాజాగా ఈడీ దాఖలు చేసిన పిటిషన్‌పై తదుపరి విచారణ జరగాల్సి ఉంది.



## ఢిల్లీని పాకిస్థాన్‌కు అప్పగించారా?

### కేంద్రంపై నారాయణ తీవ్ర ఆగ్రహం

- ఢిల్లీలో నిర్బంధంపై కేంద్ర ప్రభుత్వంపై సీపీఐ నారాయణ ఫైర్
- తెలంగాణ ఆర్టీసీ ఎన్నికల్లో ఏఐటీయూసీ గెలుపుపై హర్షం
- కమ్యూనిస్టులను ఓడించాలన్న కాంగ్రెస్‌పై విమర్శలు

పెన్ పవర్ డెస్క్:సీపీఐ సీనియర్ నేత నారాయణ కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. దేశ రాజధాని ఢిల్లీలో పూర్తిస్థాయి లాక్‌డౌన్ విధించారని,

- మిగతా 2లో

## ఉత్తరాఖండ్‌లో వరుస భూకంపాలు..

### ఒకే రోజు రెండుసార్లు ప్రకంపనలు




- ఉత్తరాఖండ్‌ను వణికించిన మరో భూకంపం
- ఉత్తరకాశీలో 4.2 తీవ్రతతో ప్రకంపనలు
- శనివారం ఒక్కరోజే రెండుసార్లు కంపించిన భూమి
- బాగేశ్వర్‌లోనూ స్వల్ప తీవ్రతతో భూకంపం
- కొద్దిరోజుల క్రితం చమోలీలోనూ కంపించిన ధరణి

- మిగతా 2లో

## గెస్ట్‌హౌస్‌పై కర్ణాటకకు టీటీడీ వార్నింగ్.. స్వాధీనం చేసుకుంటామని హెచ్చరిక

- తిరుమల గెస్ట్‌హౌస్‌పై కర్ణాటక ప్రభుత్వంతో టీటీడీకి వివాదం
- పవిత్ర స్థలాన్ని వ్యాపార కేంద్రంగా మార్చాలని చూస్తున్నారని ఆరోపణ
- నిర్ణయం వెనక్కి తీసుకోకుంటే గెస్ట్‌హౌస్‌ను స్వాధీనం చేసుకుంటామని హెచ్చరిక



పెన్ పవర్ డెస్క్:తిరుమలలోని కర్ణాటక ప్రభుత్వ గెస్ట్‌హౌస్ వ్యవహారంపై టీటీడీ తీవ్రంగా స్పందించింది. వివాదాస్పద నిర్ణయాన్ని కర్ణాటక సర్కార్ వెనక్కి తీసుకోకపోతే, ఆ గెస్ట్‌హౌస్‌ను స్వాధీనం చేసుకుంటామని టీటీడీ బోర్డు సభ్యుడు భానుప్రకాశ్ రెడ్డి హెచ్చరించారు. పవిత్ర పుణ్యక్షేత్రాన్ని వ్యాపార కేంద్రంగా మార్చేందుకు కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్ ప్రయత్నిస్తున్నారని ఆయన ఆరోపించారు

- మిగతా 2లో



## ఢిల్లీలో ఉద్రిక్తత.. కేజ్రీవాల్, మమతా బెనర్జీ అదుపులోకి.. పోలీసులపై రాళ్ల దాడి

పెన్ పవర్ డెస్క్: సీఈసీ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ కాక్రోచ్ జనతా పార్టీ చేపట్టిన నిరసనతో దేశ రాజధాని ఢిల్లీ అట్టుడికిపోతుంది. జంతర్ మంతర్ దగ్గర నిరసన కార్యక్రమంలో పాల్గొనేందుకు ఆందోళనకారులు పెద్ద ఎత్తున ఢిల్లీకి చేరుకున్నారు. అయితే, సీజేపీ ప్రొటెస్ట్?కు అనుమతి లేదంటూ

- మిగతా 2లో



## ఢిల్లీ నిరసనలపై కేంద్రం ఆంక్షలు.. సుప్రీంకోర్టు కీలక నిర్ణయం

- ఆదివారం ప్రత్యేకంగా సుప్రీంకోర్టు విచారణ
- మెట్రో మూసివేతపై కోర్టు ధిక్కరణ పిటిషన్
- ముగ్గురు ఉన్నతాధికారులపై చర్యలకు డిమాండ్
- నిరసనకారుల నిర్బంధంపైనా మరో పిటిషన్
- ప్రజా రవాణా పూర్తిగా నిలిపివేయొద్దన్న కోర్టు

- మిగతా 2లో

## కేఫ్‌లో రాహుల్ గాంధీ, సీఎం విజయ్ భేటీ.. తమిళ రాజకీయాల్లో హాట్ టాపిక్!



పెన్ పవర్ డెస్క్:తమిళనాడు రాజకీయాల్లో ఆసక్తికర పరిణామం చోటుచేసు కుంది. కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, తమిళనాడు సీఎం, టీవీకే అధినేత సి. జోసెఫ్

- మిగతా 2లో

## ‘ప్రభుత్వానికి భయం పట్టుకుంది’.. ఢిల్లీ అరెస్టులపై ప్రియాంకా గాంధీ ఫైర్



పెన్ పవర్ డెస్క్: ఢిల్లీలో నిరసన తెలిపేందుకు వచ్చిన యువతను అదుపులోకి తీసుకోవడంపై కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకా గాంధీ వాద్రా తీవ్రంగా స్పందించారు. ప్రభుత్వ వైఫల్యాలు బయటపడతాయనే భయంతోనే నిరసనలను అడ్డుకుంటున్నారని విమర్శించారు. ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీసే చర్యలకు పాల్పడుతున్నవారు

- మిగతా 2లో

## ఎడిటర్ వ్యూ

# ఢిల్లీలో పై 'చేయి' ఎవరిది ?!

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నిరుద్యోగ యువతను కాక్రోచెస్ పోల్చడంతో వ్యంగ్యంగా మొదలైన కాక్రోచ్ జనతాపార్టీ నీట్ పేపర్ లీక్ నేపథ్యంలో విద్యామంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాను కోరుతూ జంతర్ మంతర్ లో చేసిన ఆందోళనలతో బలపడింది. సీజేపీ ఆందోళనలు మొదట తేలిగ్గా తీసుకున్న కేంద్రం చివరకు ధర్మేంద్ర ప్రధాన్ తో రాజీనామా చేయించాల్సి వచ్చింది.సర్ ప్రక్రియలో భాగంగా దేశంలో సుమారు 13 కోట్ల ఓట్లు తొలగించిన నేపథ్యంలో ఎన్నికల కమీషన్ లో ఉన్న ఇద్దరు కమీషనర్లు సుఖ్ బీర్ సింగ్ సంధు, వివేక్ జోషిలు 14 సార్లు సర్ కు ప్రక్రియ కొనసాగుతున్న వివాదం మీద అభ్యంతరాలు నమోదు చేసినట్లు వార్తలు బయటకు వచ్చాయి.దీంతో అర్హులైన ఓటర్లను ఓటు హక్కు నుంచి దూరం చేసే ప్రయత్నం చేస్తున్నారని, ఓటు డాటా బేస్ నిర్ణయాల్లో పారదర్శకత లేకపోవడాన్ని ప్రతిపక్షాలు, సీజేపీ దీనిని ఓటు చోరీగా పేర్కొంటున్నారు. ఈ నేపథ్యంలోనే సీజేపీ 'జంతర్ మంతర్ 2.0' పేరుతో చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేశ్వర్ కుమార్ రాజీనామాను డిమాండ్ చేస్తూ జంతర్ మంతర్ వద్ద నిరసనలకు పిలుపునిచ్చింది.సీజేపీ ఆందోళనలకు పోలీసులు అనుమతులు నిరాకరించారు. 25 వేల పారామిలటరీ బలగాలను మోహరించారు. రైళ్లను రద్దు చేశారు. 45 మెట్రో స్టేషన్లలో ఆంక్షలు విధించారు. ట్రాఫిక్ పెద్ద ఎత్తున మళ్లించారు. దీంతో ఢిల్లీలో ట్రాఫిక్ జామ్ కొనసాగుతోంది.ఈ నేపథ్యంలో ఆందోళన చేసేందుకు ఢిల్లీకి వచ్చిన సీజేపీ అధినేత అభిజిత్ దీప్కే, నేతలు సౌరవ్ దాస్, అశుతోష్ రంకాలను ముంబై నుంచి ఢిల్లీకి వచ్చిన ఎయిర్ ఇండియా ఫ్లైట్ లో ఇందిరాగాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్ లో అరెస్ట్ చేశారు. ప్రముఖ యూట్యూబర్ ధృవ్ రాఠీని గురుగ్రామ్ లో, సీజేపీ లీగల్ టీమ్ హెడ్ రత్నసింగ్ ను వారి నివాసంలో అదుపులోకి తీసుకున్నారు. రైళ్లు రద్దు చేస్తూ ఆందోళనలు అదుపులోకి తేవాలని చేసిన ప్రభుత్వ చర్యలపై 'ఈగను చంపడానికి సుత్తిని ఉపయోగిస్తారా' అని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది.ప్రస్తుతం ఢిల్లీలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ప్రభుత్వ చర్యలను సీజేపీ నియంతృత్వం, యువతను ప్రభుత్వం భయపెడుతోందని, మోడీ ఓటమి అంగీకరించాడని చెబుతుంది. ఢిల్లీని కంటోన్మెంట్ గా మార్చారని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి.గతంలో జరిగిన ఆందోళనలు మొదట తేలిగ్గా తీసుకున్న ప్రభుత్వం తర్వాత అణచివేతకు కఠినంగా వ్యవహరించింది. దీనిపై విమర్శలు వెల్లువెత్తాయి. చివరకు కేంద్ర మంత్రి రాజీనామా చేయక తప్పలేదు. ప్రస్తుత ప్రభుత్వ చర్యలు నివారణాత్మకమేనా ? లేక అణచివేతనా ? అరెస్టు అయినవారు, అదుపులోకి తీసుకున్న వారు ఎప్పుడు విడుదల అవుతారు ? నిరసన ఎలా ముందుకు సాగుతుంది అన్న ఉత్కంఠ నెలకొంది. ఢిల్లీలో జరుగుతున్న ఆందోళనలో ఎవరిది పైచేయి అవుతుందో తెలియాలంటే వేచిచూడాల్సిందే.

# విజయవాడలో టెన్షన్.. షర్మిలను హౌస్ అరెస్ట్ చేసిన పోలీసులు

- మొదటి పేజి తరువాయి

ఉన్న ఆమె నివాసం వద్ద ఉదయం నుంచే భారీగా పోలీసులను మోహరించారు. ఇండియా కూటమి పార్టీలు విజయవాడలో తలపెట్టిన 'చలో రాజ్‌భవన్' కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు పోలీసులు ఈ చర్యలు తీసుకున్నారు.ఓటర్ల జాబితా నుంచి పెద్ద ఎత్తున పేర్లు తొలగించారని ఆరోపిస్తూ, కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఇండియా కూటమి ఈ నిరసనకు పిలుపునిచ్చింది. ఈ ఉదయం 10 గంటలకు విజయవాడలోని లెనిన్ సెంటర్ నుంచి రాజ్‌భవన్ వరకు యాత్ర నిర్వహించాలని నిర్ణయించారు. అయితే, ఈ కార్యక్రమానికి ఎలాంటి అనుమతి లేదని పోలీసులు స్పష్టం చేశారు.ఈ నేపథ్యంలోనే షర్మిలతో పాటు పలువురు కాంగ్రెస్, వామపక్ష పార్టీల కీలక నేతలను పోలీసులు ఎక్కడికక్కడ గృహనిర్బంధం చేస్తున్నారు. మరోవైపు, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా రాజ్‌భవన్ వద్ద కూడా భద్రతను కట్టుదిట్టం చేశారు. పోలీసుల ఆంక్షల నడుమ షర్మిల ఇంటి నుంచి బయటకు వస్తారా, లేదా అనే దానిపై ఉత్కంఠ నెలకొంది. తదుపరి పరిణామాలు ఎలా ఉంటాయోనని సర్వత్ర ఆసక్తి నెలకొంది.

# ల్యాండ్ పూలింగ్ జరుగుతున్న గ్రామాల్లో స్థానిక ఎన్నికలను పెండింగ్ లో పెడుతున్నాం

- మొదటి పేజి తరువాయి

సీఆర్‌డీఏ, ఏడీసీఎల్ అధికారులు, కాంట్రాక్టు సంస్థల ప్రతినిధులతో సమావేశమై పనుల పురోగతిపై సమీక్షించారు.
ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... గత నెలలో వర్షాల కారణంగా పనులకు కొంత ఆటంకం కలిగిందని, ఇప్పుడు పనులు తిరిగి వేగం పుంజుకున్నాయని తెలిపారు. ఐకానిక్ టవర్ల నిర్మాణంలో మొదటి డయాగ్రిడ్ పూర్తయిందని, ప్రతి రెండు నెలలకు 6 అంతస్తుల నిర్మాణం పూర్తయ్యేలా లక్ష్యం నిర్దేశించామని వివరించారు. ఐకానిక్ అసెంబ్లీ, హైకోర్టు ఫౌండేషన్ పనులు కూడా దాదాపుగా పూర్తయ్యాయని చెప్పారు. అధికారులు, ప్రజాప్రతినిధుల నివాస భవనాలు తుది దశకు చేరుకున్నాయని, నవంబర్ 11 తర్వాత వాటి ప్రారంభోత్సవాలు ప్రారంభిస్తామని వెల్లడించారు. ల్యాండ్ పూలింగ్ జరుగుతున్న గ్రామాల్లో ప్రస్తుతానికి స్థానిక ఎన్నికలను పెండింగ్ లో పెడుతున్నామని తెలిపారు.రాజధాని నిర్మాణంపై కొందరు అవాకులు చవాకులు పేలుతున్నారని నారాయణ మండిపడ్డారు. విమర్శలు చేసేవారు అమరావతికి వచ్చి ఇక్కడ జరుగుతున్న అభివృద్ధిని చూస్తే వాస్తవాలు తెలుస్తాయని అన్నారు. ప్రస్తుతం రాజధాని నిర్మాణ పనుల్లో 35 వేల మంది కార్మికులు పనిచేస్తున్నారని తెలిపారు. పనులను వేగవంతం చేసేందుకు ప్రతి నిర్మాణ సంస్థకు స్పష్టమైన టార్గెట్లు విధించామని పేర్కొన్నారు.ఇంటర్నేషనల్ స్పోర్ట్స్ సిటీ కోసం ల్యాండ్ పూలింగ్ చాలా వరకు పూర్తయిందని, డిసెంబర్ నాటికి రోడ్ నెట్‌వర్క్‌కు సంబంధించి సింగపూర్ మాస్టర్ ప్లాన్ సిద్ధమవుతుందని వెల్లడించారు.

# ఢిల్లీ నిరసనలపై కేంద్రం ఆంక్షలు.. సుప్రీంకోర్టు కీలక నిర్ణయం

ఢిల్లీలో నిరసనల నేపథ్యంలో మెట్రో స్టేషన్ల మూసివేత, రైళ్ల రద్దుపై సుప్రీంకోర్టు కీలకంగా స్పందించింది. ఈ నెల 9న ఇచ్చిన ఆదేశాలను అధికారులు ఉల్లంఘించారంటూ దాఖలైన పిటిషన్‌పై ఆదివారం ప్రత్యేకంగా విచారణ చేపట్టనుంది. నిరసనల సమయంలో ప్రజా రవాణాను పూర్తిగా నిలిపివేయకూడదని కోర్టు స్పష్టం చేసినప్పటికీ.. ఆంక్షలు కొనసాగించారన్నది పిటిషనర్ ఆరోపణ.జస్టిస్ జాయ్‌మాల్యా బాగ్చి, జస్టిస్ వి.మోహనతో కూడిన ప్రత్యేక ధర్మాసనం ఈ కేసును విచారించనుంది. న్యాయవాది శైలేంద్ర మణి త్రిపాఠి దాఖలు చేసిన కోర్టు ధిక్కరణ పిటిషన్‌తో పాటు, నిరసనల సమయంలో పలువురిని నిర్బంధించడాన్ని సవాలు చేస్తూ దాఖలైన మరో పిటిషన్‌నూ ధర్మాసనం పరిశీలించనుంది.

**నిరసనకారుల నిర్బంధంపైనా విచారణ**

ఢిల్లీలో శనివారం జరిగిన నిరసనల సందర్భంగా ప్రతిపక్ష నేతలను ముందస్తుగా నిర్బంధించడాన్ని సవాలు చేస్తూ తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ, సీనియర్ న్యాయవాది మేనకా గురుస్వామి హెబియస్ కార్పస్ పిటిషన్ దాఖలు చేశారు. నలుగురు మాజీ ముఖ్యమంత్రులు సహా ప్రతిపక్ష నేతలను నిర్బంధించడంపై ఆమె అభ్యంతరం వ్యక్తం చేశారు.
శాంతియుతంగా నిరసన తెలిపే ప్రాథమిక హక్కును అణచివేయడానికి ముందస్తు నిర్బంధాన్ని ఉపయోగించకూడదని ఆమె వాదించారు. నిరసనకారులను రోడ్లపై నుంచి, ప్రతిపక్ష నేతలను వారి ఇళ్ల నుంచి పోలీసులు తీసుకెళ్లడంపైనా ప్రశ్నించారు.
ముగ్గురు ఉన్నతాధికారులపై చర్యలు కోరుతూ పిటిషన్
కేంద్ర హోంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్, ఢిల్లీ పోలీస్ కమిషనర్ అనురాగ్ కుమార్, ఢిల్లీ మెట్రో రైల్ కార్పొరేషన్ (డీఎంఆర్‌సీ) ఛైర్‌పర్సన్ డి.థారాపై కోర్టు ధిక్కరణ చర్యలు తీసుకోవాలని త్రిపాఠి కోరారు. సుప్రీంకోర్టు ఆదేశాలను ఉద్దేశపూర్వకంగా పట్టించుకోలేదని ఆరోపించారు.
మెట్రో స్టేషన్ల మూసివేత, రైళ్ల రద్దు కారణంగా ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని పిటిషన్‌లో పేర్కొన్నారు. అయితే, ఈ ఆరోపణలపై కోర్టు ఇంకా ఎలాంటి తుది నిర్ణయం తీసుకోలేదు.

**అక్టోబర్ 9న సుప్రీంకోర్టు ఏమంది?**

ఢిల్లీలో ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా నిరసనలు చేపట్టనున్న నేపథ్యంలో 57 మెట్రో స్టేషన్లను మూసివేయాలని ఢిల్లీ పోలీసులు సూచించారు. న్యూఢిల్లీ, హజ్రత్ నిజాముద్దీన్ రైల్వే స్టేషన్లకు వచ్చే మెయిల్, ఎక్స్‌ప్రెస్ రైళ్లపైనా ఆంక్షలు విధించారు. ఆ తర్వాత డీఎంఆర్‌సీ మూసివేతల సంఖ్యను 45కి తగ్గించింది.
ఈ ఆంక్షలపై విచారణ సందర్భంగా ప్రజా రవాణాను పూర్తిగా నిలిపివేయడం సరికాదని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. భద్రతా అవసరాలను దృష్టిలో పెట్టుకుని సేవలను నియంత్రించవచ్చని, కానీ పూర్తిగా నిషేధించకూడదని స్పష్టం చేసింది. ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా ముందుగానే ట్రాఫిక్ సూచనలు ఇవ్వాలని, శాంతియుత నిరసనలకు తగిన సౌకర్యాలున్న ప్రత్యామ్నాయ ప్రాంతాలను పరిశీలించాలని అధికారులను ఆదేశించింది. ఆ ఆదేశాలు అమలయ్యాయా లేదా అన్నది ఆదివారం విచారణలో కీలకంగా మారనుంది.

# ఉత్తరాఖండ్‌లో వరుస భూకంపాలు..

ఉత్తరాఖండ్‌లో భూప్రకంపనలు చోటుచేసుకున్నాయి. శనివారం ఒక్కరోజే రాష్ట్రంలో రెండుసార్లు భూమి కంపించింది. సాయంత్రం ఉత్తరకాశీ జిల్లాలో భూకంపం సంభవించగా, అంతకు కొన్ని గంటల ముందు బాగేశ్వర్ జిల్లాలో ప్రకంపనలు చోటుచేసుకున్నాయి. వరుస ఘటనలతో స్థానిక ప్రజలు ఆందోళన చెందుతున్నారు.నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ (ఎన్‌సీఎస్) వెల్లడించిన వివరాల ప్రకారం.. ఈరోజు రాత్రి 8:07 గంటల సమయంలో ఉత్తరకాశీ జిల్లాలో భూమి కంపించింది. దీని తీవ్రత రిక్టర్ స్కేలుపై 4.2గా నమోదైంది. భూమికి 11 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రం ఉన్నట్లు అధికారులు గుర్తించారు.అంతకుముందు మధ్యాహ్నం 3:40 గంటలకు బాగేశ్వర్ జిల్లాలో కూడా స్వల్ప ప్రకంపనలు వచ్చాయి. దీని తీవ్రత రిక్టర్ స్కేలుపై 2.8గా నమోదైంది. ఈ భూకంప కేంద్రం 5 కిలోమీటర్ల లోతులో ఉన్నట్లు ఎన్‌సీఎస్ తెలిపింది.
ఈ రెండు భూకంపాల వల్ల ఎలాంటి ఆస్తి, ప్రాణ నష్టం జరిగినట్లు ఇంతవరకు సమాచారం అందలేదు.
ఇటీవలి కాలంలో ఉత్తరాఖండ్‌లో భూకంపాలు తరచూ సంభవిస్తున్నాయి. అక్టోబర్ 6వ తేదీన చమోలీ జిల్లాలో 4.9 తీవ్రతతో భూకంపం రాగా, దాని ప్రభావం దేశ రాజధాని ఢిల్లీ, పరిసర ప్రాంతాలపై కూడా పడింది. తాజా ప్రకంపనలతో దేవభూమిలో మరోసారి భూకంపాల భయం నెలకొంది.

# 'ప్రభుత్వానికి భయం పట్టుకుంది'.. ఢిల్లీ అరెస్టులపై ప్రియాంకా గాంధీ ఫైర్

- మొదటి పేజి తరువాయి

దేశద్రోహానికి పాల్పడుతున్నట్లేనని వ్యాఖ్యానించారు.
ఢిల్లీలో సీజేపీ చేపట్టిన ఎస్ఐఆర్ (ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ) వ్యతిరేక నిరసనపై పోలీసులు ఆంక్షలు విధించారు. ఈ నేపథ్యంలో యువతను అదుపులోకి తీసుకోవడంపై ప్రియాంకా గాంధీ సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో స్పందించారు. గతంలో 254 మంది ఎంపీలను ఇబ్బందులకు గురిచేసి, అక్రమంగా అదుపులోకి తీసుకున్నారని ఆరోపించారు. ఇప్పుడు ప్రతిపక్ష పార్టీలకు చెందిన నిరసనకారులపైనా అదే విధంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.దేశ రాజధానిని దిగ్బంధించి, రైళ్లు, మెట్రో సేవలను అడ్డుకుని, ఇంటర్నెట్ సేవలను నిలిపివేసి, అడుగడుగునా తనిఖీలు చేపడుతున్నారని ప్రియాంక ఆరోపించారు. రాజ్యాంగం కల్పించిన నిరసన హక్కును వినియోగించుకుంటున్న యువతపై దాడులు చేసి అదుపులోకి తీసుకుంటున్నారని విమర్శించారు. ఎన్నికల సంఘం సహకారంతో ఎన్నికల్లో అక్రమాలు జరిగాయన్న ఆరోపణలపై ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. దేశంలో ప్రజాస్వామ్యం లేదని, ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా నేతృత్వంలో నియంతృత్వ పాలన సాగుతోందని ఆరోపించారు.కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ కూడా ఈ ఘటనలపై స్పందించారు. ఢిల్లీని కోటలా మార్చేశారని, శాంతియుతంగా నిరసన తెలిపే యువతను చూసి ప్రభుత్వం ఆందోళన చెందుతోందని అన్నారు. రాజ్యాంగంలోని 326వ అధికరణం కల్పించిన ఓటు హక్కును బలహీనపరిచే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు.ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని జైరాం రమేశ్ డిమాండ్ చేశారు. ఎస్ఐఆర్ ప్రక్రియను నిలిపివేయాలని కోరారు. దాదాపు 14 కోట్ల మంది భారతీయుల ఓటు హక్కులు ఇప్పటికే తొలగించారని ఆరోపిస్తూ, ఎన్నికల వ్యవస్థపై ప్రజలకు నమ్మకం కలగాలంటే ఈ ప్రక్రియను రద్దు చేయాలని పేర్కొన్నారు.

# ఢిల్లీలో ఉద్రిక్తత.. కేజ్రీవాల్, మమతా బెనర్జీ అదుపులోకి..

- మొదటి పేజి తరువాయి

నిరసనకారులను ఎక్కడికక్కడ అడ్డుకుని పోలీసులు అదుపులోకి తీసుకుంటున్నారు. దీంతో పోలీసులతో ఆందోళనకారులు వాగ్వాదానికి దిగారు. ఈ క్రమంలో కన్నాట్ ప్లేస్, ఆకాశవాణి భవన్ దగ్గర తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. జంతర్ మంతర్ ప్రాంతానికి వెళ్లకుండా అడ్డుకోవడంతో ఆగ్రహానికి గురైన నిరసనకారులు పోలీసులపైకి రాళ్లు రువ్వారు. ఈ దాడిలో ఇద్దరు పోలీస్ సిబ్బంది గాయపడ్డట్లు సమాచారం. వెంటనే అప్రమత్తమైన పోలీసులు లాఠీచార్జ్ చేసి నిరసనకారులను చెదరగొట్టారు.
కన్నాట్ ప్లేస్, ఆకాశవాణి భవన్ దగ్గర పోలీసులు నిరసనకారులను అదుపులోకి తీసుకున్నారు. జంతర్ మంతర్ వెళ్లే అన్ని మార్గాలను క్లోజ్ చేసి పటిష్ట భద్రత ఏర్పాటు చేశారు. తీవ్ర నిర్బంధం ఉన్న నిరసనకారులు ధైర్యంగా రోడ్లపైకి వస్తున్నారు. సీఈసీ జ్ఞానేష్ కుమార్ కు వ్యతిరేకంగా నినాదాలు చేస్న్?న్నారు. సీజేపీ నిరసన నేపథ్యంలో సెంట్రల్ ఢిల్లీలో ఇప్పటికే పోలీసులు కఠిన ఆంక్షలు అమలు చేశారు. ప్రజా రవాణా వ్యవస్థలను నిలిపివేయడంతో పాటు మొబైల్, ఇంటర్నెట్ సేవలను నిలిపివేశారు. మరోవైపు జంతర్ మంతర్ దగ్గర బొద్దింక జనతా పార్టీ చేపట్టిన నిరసనలో పాల్గొంటారనే అనుమానంతో ఢిల్లీలోని లోధి ఎస్టేట్ వెలుపల ఆమ్ ఆద్మీ పార్టీ (ఏఏపీ) కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్‌ను ఢిల్లీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆయనతో పాటు ఆప్ ఎంపీ సంజయ్ సింగ్ తదితరులను నిర్బంధించారు. టీఎంసీ అధినేత్రి, బెంగాల్ మాజీ సీఎం మమతా బెనర్జీని సైతం ఢిల్లీ పోలీసులు అరెస్ట్ చేశారు.

# గెస్ట్‌హౌస్‌పై కర్ణాటకకు టీటీడీ వార్నింగ్.. స్వాధీనం చేసుకుంటామని హెచ్చరిక

- మొదటి పేజి తరువాయి

ఆయన మీడియాతో మాట్లాడుతూ, తిరుమల కొండ, సప్తగిరులు మొత్తం శ్రీ వేంకటేశ్వర స్వామికే సొంతమని, ఇతరులకు కేటాయించే హక్కు ఏ ప్రభుత్వానికీ లేదని స్పష్టం చేశారు. గతంలో మైసూరు మహారాజుకు టీటీడీ 7.5 ఎకరాల స్థలాన్ని కేటాయించిందని, దానిపై కర్ణాటక ప్రభుత్వం గెస్ట్‌హౌస్ నిర్మించుకుందని గుర్తుచేశారు.ఇటీవల కర్ణాటక కేబినెట్ ఈ గెస్ట్‌హౌస్‌ను తమ రాష్ట్ర పర్యాటక శాఖకు అప్పగించాలని నిర్ణయించిందని, ఈ నిర్ణయం వెనుక ఓ కాంగ్రెస్ మాజీ కేంద్ర మంత్రి హస్తం ఉందని భానుప్రకాశ్ రెడ్డి ఆరోపించారు. కర్ణాటక ప్రభుత్వం వెంటనే ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. త్వరలోనే వారికి నోటీసులు పంపుతామని, స్పందించకపోతే గెస్ట్‌హౌస్‌ను టీటీడీ ఆధీనంలోకి తీసుకుంటుందని తేల్చిచెప్పారు.

# ఢిల్లీని పాకిస్థాన్‌కు అప్పగించారా?

- మొదటి పేజి తరువాయి

ఇంతకీ ఢిల్లీని పాకిస్థాన్‌కు ఏమైనా అప్పగించారా అని ఆయన ప్రశ్నించారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియాలో ఒక వీడియో విడుదల చేశారు.
శాంతియుతంగా నిరసన తెలిపేందుకు వచ్చిన వారిని అణచివేసేందుకు 50 వేల నుంచి 75 వేల మంది పోలీసు, ఇతర భద్రతా సిబ్బందిని మోహరించి సాధారణ జనజీవనాన్ని స్తంభింపజేయడం అన్యాయమని అన్నారు. కేంద్రం తప్పులను కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తే తీవ్ర పరిణామాలు తప్పవని హెచ్చరించారు. ప్రస్తుతం కేంద్రం పరిస్థితి ముందు నుయ్యి, వెనుక గొయ్యిలా తయారైందని వ్యాఖ్యానించారు. ఈ పరిణామాలపై న్యాయ నిపుణులు, సుప్రీంకోర్టు కూడా స్పందిస్తున్నాయని గుర్తుచేశారు.
ఇదే సమయంలో, తెలంగాణ ఆర్టీసీ కార్మిక సంఘం గుర్తింపు ఎన్నికల్లో ఏఐటీయూసీ అనుబంధ ఎంప్లాయీస్ యూనియన్ విజయం సాధించడంపై నారాయణ సంతోషం వ్యక్తం చేశారు. అయితే, ఈ ఎన్నికలను కమ్యూనిస్టులకు వ్యతిరేకంగా రాజకీయ పోటీగా మార్చిన కాంగ్రెస్ పార్టీపై ఆయన విమర్శలు గుప్పించారు. అధికార అహంకారంతో కమ్యూనిస్టులను ఓడించాలని పిలుపునివ్వడం సరికాదన్నారు. ప్రజల ఉద్యమాలను అణచివేతతో ఆపలేరని, కేంద్రం తన తప్పులను సరిదిద్దుకోవాలని నారాయణ డిమాండ్ చేశారు.

# కేఫ్‌లో రాహుల్ గాంధీ, సీఎం విజయ్ భేటీ.. తమిళ రాజకీయాల్లో హాట్ టాపిక్!

- మొదటి పేజి తరువాయి

విజయ్‌ను అక్టోబర్ 10, 2026న చెన్నైలో భేటీ అయ్యారు. తొలుత విజయ్ నివాసంలో సుమారు గంటపాటు సమావేశమైన ఇరువురు నేతలు, ఆ తర్వాత సమీపంలోని కేఫ్‌కు వెళ్లి కాఫీ తాగారు. ఈ భేటీ రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది.విజయ్ నివాసంలో జరిగిన సమావేశంలో రాష్ట్ర, జాతీయ రాజకీయ పరిస్థితులపై ఇరువురు చర్చించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.సమావేశం అనంతరం ఇద్దరూ సమీపంలోని కేఫ్‌కు వెళ్లారు. అక్కడ కాపుచినో కాఫీ, తిరమిసు, కుకీలు తీసుకున్నట్లు పీటీఐ వార్తా కథనం పేర్కొంది. కాంగ్రెస్, టీవీకే కలిసి పనిచేస్తున్న క్రమంలో కూటమి ఉమ్మడి కనీస కార్యక్రమం, భవిష్యత్తు ఎన్నికల ప్రణాళికలపై చర్చించే అవకాశం ఉందని సమావేశానికి ముందు వార్తలు వచ్చాయి. అయితే చర్చించిన ప్రతి అంశంపై అధికారిక ఎటువంటి ప్రకటన వెలువడలేదు.చెన్నైలోని ఐలాండ్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన 'ఛత్రోన్ కి గూంజ్' (మానవర్గళిన్ కురల్) విద్యార్థుల కార్యక్రమంలో పాల్గొనేందుకు రాహుల్ గాంధీ తమిళనాడుకు వచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో మాట్లాడనున్నారు రాహుల్ . విజయ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత రాహుల్ గాంధీతో జరిగిన ఈ భేటీ..కాంగ్రెస్, టీవీకే రాజకీయ సంబంధాలపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

# అంగన్వాడీ కార్యకర్తలకు అండగా బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోలా ఆనంద్!

- చిన్నారుల ఆరోగ్యం, పోషణ.. సమాజమంతటి బాధ్యత
- కామి దళితవాడ అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా అంగన్వాడీ ఉత్సాహం

**శ్రీకాళహస్తి, పెన్ పవర్, అక్టోబర్ 10:**
జాతీయ పోషణ మాసాన్ని పురస్కరించుకుని మన అంగన్వాడీ మన బాధ్యత కార్యక్రమంలో భాగంగా శ్రీకాళహస్తి మున్సిపాలిటీ పరిధిలోని కామి దళితవాడ అంగన్వాడీ కేంద్రంలో శనివారం అంగన్వాడీ ఉత్సాహం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. లింగాబత్తిన గోపాల్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.
ఈ సందర్భంగా అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు సమాజానికి అందిస్తున్న సేవలను అభినందిస్తూ కోలా ఆనంద్ వారిని ఘనంగా సత్కరించారు. వారికి జాకెట్లు, పసుపు కుంకుమ, స్వీట్లు, పండ్లు, దేవస్థానం శేషవస్త్రాలను అందజేసి గౌరవించారు. మహిళా శ్రేయస్సు, చిన్నారుల ఆరోగ్యం, పోషకాహార అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తున్న అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్ల సేవలు అభినందనీయమని ఈ సందర్భంగా కొనియాడారు.
అంగన్వాడీ కేంద్రాలే చిన్నారుల ఆరోగ్యకరమైన భవిష్యత్తుకు పునాదులు
ఈ సందర్భంగా కోలా ఆనంద్ మాట్లాడుతూ.. అంగన్వాడీ కేంద్రాలు కేవలం పిల్లలకు ఆహారం అందించే కేంద్రాలు మాత్రమే కాకుండా, చిన్నారుల



పోషణ, సంరక్షణ, ఆరోగ్య పరిరక్షణ, ప్రాథమిక విద్యాభివృద్ధికి కీలక వేదికలుగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు అవసరమైన పోషకాహారంపై అవగాహన కల్పించడంలో అంగన్వాడీ కార్యకర్తలు కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు.
చిన్నారులకు పౌష్టికాహారం అందించడం, వారి ఎదుగుదలను పర్యవేక్షించడం, ఆరోగ్యకరమైన అలవాట్లను పెంపొందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని స్పష్టం చేశారు. పిల్లల సంపూర్ణ అభివృద్ధికి ప్రభుత్వ శాఖలతో పాటు తల్లిదండ్రులు, స్థానిక ప్రజలు కూడా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.
అనంతరం జాతీయ పోషణ మాసం సందర్భంగా పోషణప్రతిజ్ఞచేయించారు. పోషకాహారంప్రాముఖ్యత , సమతుల్య ఆహారం తీసుకోవాల్సిన అవసరం, చిన్నారుల ఆరోగ్య సంరక్షణపై తల్లిదండ్రులకు, స్థానిక ప్రజలకు అవగాహన కల్పించారు.
సమాజ ఆరోగ్యానికి అంగన్వాడీ సేవలు ఎంతో



కీలకంపోషకాహార లోపాన్ని నివారించడం, బాలల ఆరోగ్యాన్ని కాపాడటం, మహిళల్లో ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడం వంటి లక్ష్యాల సాధనలో అంగన్వాడీ కేంద్రాల పాత్ర ఎంతో కీలకమని కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు పేర్కొన్నారు.
అంగన్వాడీ కార్యకర్తలను ప్రోత్సహించడం ద్వారా వారి సేవలకు మరింత గుర్తింపు లభిస్తుందని అభిప్రాయపడ్డారు.
ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్,జిల్లాఉపాధ్యక్షులుమేళాగారంసుబ్రమణ్యంరెడ్డి,పట్టణఅధ్యక్షులు రాఘవనాయుడు, కుప్పం హరీష్ రెడ్డి, వేదం కృష్ణయ్య, సీనియర్ నాయకులు జీవీ అమర్నాథ్, లింగాబత్తిన గోపాల్, కన్నా వెంకటేశ్వర్లు, పుణ్యం ఢిల్లీ కుమార్ రెడ్డి, ఇమ్మిడిశెట్టి మోహన్, నాగలాపురం గోవర్ధన్, ఫ్లెక్సీ కృష్ణారెడ్డి, పెద్దదాసరి శివారెడ్డి, దక్కిలి శివా, కైవూరి తులసి, కామి వెంకట్రాయులు, హరి తదితరులు పాల్గొన్నారు.

# పెన్ పవర్
## రాయలసీమ
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా । తిరుపతి । చిత్తూరు । వై.ఎస్.ఆర్. కడప

# నాగాలాండ్ గవర్నర్ కార్యదర్శి తవ సీలన్‌కు శ్రీకాళహస్తిలో ఘన స్వాగతం!



- ఆత్మీయంగా ఆహ్వానించిన దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి సభ్యులు వడకలూరు మస్తానయ్య



**శ్రీకాళహస్తి, పెన్ పవర్ అక్టోబర్ 10:**
ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తిలోని శ్రీ జ్ఞానప్రసూనాంబికా సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామివారిని నాగాలాండ్ రాష్ట్ర గవర్నర్ కార్యదర్శి, గ్రామీణాభివృద్ధి మరియు ఆరోగ్య శాఖ కార్యదర్శి శ్రీ తవ సీలన్, ఐఏఎస్ శనివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి సభ్యులు, న్యాయవాది వడకలూరు మస్తానయ్య ఆయనకు ఘన స్వాగతం పలికి, ఆత్మీయంగా ఆహ్వానించారు.
ఈ సందర్భంగా వడకలూరు మస్తానయ్య నాగాలాండ్ గవర్నర్ కార్యదర్శి తవ సీలన్‌కు శ్రీకాళహస్తి క్షేత్ర మహాత్మ్యాన్ని, శ్రీకాళహస్తీశ్వర స్వామివారి ఆలయ ఆధ్యాత్మిక విశిష్టతను వివరించారు. దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రం భక్తి, ఆధ్యాత్మికతకు ప్రతీకగా నిలుస్తోందని, ఇక్కడి వాయులింగేశ్వర స్వామివారి దర్శనం భక్తులకు విశేష ఆధ్యాత్మిక అనుభూతిని అందిస్తుందని వివరించారు.
అనంతరం ఆలయంలో స్వామివారి దర్శనానికి సంబంధించిన ఏర్పాట్లు చేయగా, తవ సీలన్ శ్రీకాళహస్తీశ్వర స్వామివారిని, జ్ఞానప్రసూనాంబిక అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. స్వామివారి, అమ్మవారి ఆశీస్సులు పొందారు.
ఆధ్యాత్మిక వైభవానికి ప్రతీకగా శ్రీకాళహస్తి క్షేత్రం
దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రముఖులు శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రాన్ని సందర్శించడం ఈ క్షేత్రానికి ఉన్న ఆధ్యాత్మిక ప్రాధాన్యతను చాటిచెబుతోంది. భక్తులకు ఆధ్యాత్మిక ప్రశాంతతను అందిస్తూ, శైవక్షేత్రంగా విశిష్ట గుర్తింపు పొందిన శ్రీకాళహస్తి ఆలయం దేశవ్యాప్తంగా భక్తులను ఆకర్షిస్తోంది.
ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీజనసేన నాయకులు దేవీ ప్రసాద్, బి.పి. అగ్రహారం టీడీపీ నాయకులు వి. కుమార్, ఇతర స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# భీమవరంలో ప్రజా దర్బార్... పాల్గొన్న ఎమ్మెల్యే విజయశ్రీ.
## .. పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన...



**పెళ్లకూరు, పెన్ పవర్, అక్టోబర్ 10**
పెళ్లకూరు మండల పరిధిలో ఒక్కరోజే 7 కార్యక్రమాలురూ. 4.44కోట్లఅభివృద్ధిపనులు,అబి. వృద్ధిపనులకుభూమిపూజలు,అంగన్‌వాడీభవనాలప్రారంభోత్సవాలు నిర్వహించిన ఎమ్మెల్యే డా. నెలవల.విజయశ్రీ గ్రామాల అభివృద్ధి, ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం,తిరుపతి జిల్లా సూళ్లూరుపేట నియోజకవర్గంలోని పెళ్లకూరు మండలంలో ఒక్కరోజే 7 కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే డా. నెలవల విజయశ్రీ రూ. 4.44 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు భూమిపూజలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. మండలంలోని గంగరాజు కండ్రిగ నుంచి చింతపూడి వరకు రూ. 2.25 కోట్ల వ్యయంతో చేపట్టనున్న మూడు సీసీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే భూమిపూజ నిర్వహించారు.
అనంతరం చిల్లకూరు గ్రామంలో రూ. 15.75 లక్షలు, అక్కగారిపేట గ్రామంలో రూ. 15.60 లక్షల వ్యయంతో నిర్మించిన రెండు నూతన అంగన్‌వాడీ భవనాలను ప్రారంభించారు. చిన్నారులకు మెరుగైన వసతులతో పాటు పౌష్టికాహారం, ప్రీ స్కూల్ విద్య



అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. అలాగే నెలబల్లి హరిజనవాడ నుంచి గంగరాజు కండ్రిగ వరకు రూ. 1.78 కోట్ల MGNREGS నిధులతో చేసిన రోడ్ ని ప్రారంభించిన్నారు
పల్లె పండుగ 3.0లో భాగంగా ఎగువ చవలి గ్రామంలో రూ. 10 లక్షల వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు భూమిపూజ చేశారు.
అనంతరం నెలబల్లి భీమవరం గ్రామంలో ప్రజాదర్బార్ నిర్వహించి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులతో మాట్లాడారు.
అదేవిధంగా నెలబల్లి భీమవరంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించి పార్టీ బలోపేతం, గ్రామాల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారంపై చర్చించారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. నెలవల విజయశ్రీ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమానికి సమాన ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు, అంగన్‌వాడీ భవనాలు, ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. పల్లె పండుగ కార్యక్రమం ద్వారా గ్రామాల్లో అభివృద్ధి పనులు వేగంగా చేపడుతున్నామని, ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.
మాది మాటల ప్రభుత్వం కాదు.. చేతల ప్రభుత్వం. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడమే మా లక్ష్యం. రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తూ, గ్రామాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తాం“ అని ఎమ్మెల్యే పేర్కొన్నారు.
ఈ కార్యక్రమాల్లో టిడిపి అధ్యక్షులు సంచి.కృష్ణయ్య, టిడిపి సీనియర్ నాయకులు పేరం.రమేష్ నాయుడు, స్వర్ణముఖి ఆనకట్ట చైర్మన్ దామెర. ప్రసాద్ నాయుడు, చిలక వ్యవసాయ పరపతి సంఘం అధ్యక్షులు కె.వి నాయుడు, తిరుపతిజిల్లామాజీ ఉపాధ్యక్షులు వేలూరు. మురళీకృష్ణారెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ సిద్దుల నాయుడు, కందమూడి శివకుమార్,మదన్ నాయుడు, పాలచ్చురు సుబ్బరామయ్య, పునబాక. పోలయ్య, జనసేన సీనియర్ నాయకుడు తాళ్ల రెడ్డి శ్రీనివాస్,ఒట్టికుంట్ల శేఖర్ నాయుడు, డి ఎస్ మనీ, మల్లు ప్రసాద్,రాపూర్ పరుశురాం, ఎం చంద్ర, మారాబత్తిన గురవయ్య, తదితర ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, వివిధ శాఖల అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# తిరుపతిలో పి.వి.ఎన్. మాధవ్‌కు ఘన స్వాగతం!
## ‘మోదీ జాతర’ కార్యక్రమానికి హాజరయ్యేందుకు విచ్చేసిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు

**తిరుపతి, పెన్ పవర్, అక్టోబర్ 10:**
ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 25 సంవత్సరాల సుపరిపాలనను పురస్కరించుకుని, సేవా సంకల్ప అభియాన్‌లో భాగంగా తిరుపతిలో నిర్వహించనున్న ‘మోదీ జాతర’ కార్యక్రమానికి హాజరయ్యేందుకు విచ్చేసిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పి.వి.ఎన్. మాధవ్‌కు తిరుపతి విమానాశ్రయం వద్ద పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోలా ఆనంద్ ఆధ్వర్యంలో ఈ స్వాగత కార్యక్రమం నిర్వహించారు.
ఈ సందర్భంగా పార్టీ నాయకులు పి.వి.ఎన్. మాధవ్‌కు పుష్పగుచ్ఛాలు అందించి ఆత్మీయంగా స్వాగతం పలికారు. రాష్ట్రంలో పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం, కేంద్ర ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించడం వంటి అంశాలపై పార్టీ శ్రేణులు ప్రత్యేక దృష్టి సారిస్తున్న నేపథ్యంలో ఈ కార్యక్రమానికి ప్రాధాన్యత సంతరించుకుంది.
రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షుడు పనతల సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ‘మోదీ జాతర’ కార్యక్రమంలో భాగంగా పాదయాత్ర, ర్యాలీతో పాటు వివిధ సాంస్కృతిక ప్రదర్శనలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం ద్వారా పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ఏర్పాట్లు చేపట్టారు.

**ఆకట్టుకోనున్న 75 గంటల డప్పు కళాకారుల ప్రదర్శన!**
తిరుపతిలోని నెహ్రూ మునిసిపల్ హైస్కూల్ మైదానం నుంచి తారకరామా స్టేడియం వరకు పాదయాత్ర, ర్యాలీ నిర్వహించనున్నారు. శనివారం (అక్టోబర్ 10) సాయంత్రం 4 గంటలకు ప్రారంభం కానున్న ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొననున్నారు.



ఈ వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా తారకరామా స్టేడియం వద్ద 1,000 మంది డప్పు కళాకారులతో 75 గంటల పాటు నిర్విరామ ప్రదర్శన నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. సంప్రదాయ కళలను ప్రోత్సహించడంతో పాటు కళాకారుల ప్రతిభను చాటిచెప్పేలా ఈ ప్రదర్శనను నిర్వహించనున్నారు.
పాల్గొన్న బీజేపీ నాయకులు, కార్యకర్తలు
ఈ స్వాగత కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు మెళగారం సుబ్రహ్మణ్యం రెడ్డి, మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జి.వి. అమర్‌నాథ్, మండల అధ్యక్షులు ప్రేమ్ కుమార్, నరేష్, పార్టీ నాయకులు రాజా రాయల్, పుణ్యం ఢిల్లీ కుమార్‌తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.
పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పి.వి.ఎన్. మాధవ్ రాకతో కార్యక్రమ ప్రాంగణంలో పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆయనకు ఘన స్వాగతం పలికారు.

# మైకా కార్మిక పాఠశాల భవితవ్యాన్ని కాపాడాలని..
## విద్యార్థి సంఘం నేతలు పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి కి వినతి..



**నెల్లూరు అక్టోబర్ 10 పెన్ పవర్ నెల్లూరు బ్యూరో**
నెల్లూరు రాంజీ నగర్ ఆఫీస్ లో తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ని..స్టూడెంట్ ప్రొటెక్షన్ ఫోర్స్ రాష్ట్ర అధ్యక్షులు షఫీ హారన్ , జిల్లా అధ్యక్షులు



జాషువ ..కలిసి సైదాపురం మండలంలో కేంద్ర కార్మిక శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న మైకా కార్మిక పిల్లల పాఠశాల భవితవ్యాన్ని కాపాడాలని వినతి పత్రం అందజేశారు.
1950 లో మైకా కార్మికుల పిల్లల కోసం కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన..ఈ పాఠశాలలో ప్రస్తుతం టీచర్లు.. కరువయ్యారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.
ఉన్న అరాకొర టీచర్లతో.. విద్యార్థుల చదువులు.. నీరు గారి పోతున్నాయన్న విషయాన్ని చంద్రశేఖర్ రెడ్డి కి వివరించారు.
పాఠశాల భవనం శిథిలావస్థకు చేరుకోవడంతో..విద్యార్థుల భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారిందని.. ఈ విషయం ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి.. పాఠశాల భవితవ్యాన్ని కాపాడాలని చంద్రశేఖర్ రెడ్డి ని వారు కోరారు.
మైకా కార్మిక పిల్లల పాఠశాల దుర్భర పరిస్థితిని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి.. పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని చంద్రశేఖర్ రెడ్డి విద్యార్థి సంఘం నేతలకు తెలియజేశారు.

# ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ని కలిసిన..
## మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య.

**నెల్లూరు అక్టోబర్ 10 పెన్ పవర్ నెల్లూరు బ్యూరో**
నెల్లూరు వైఎస్ఆర్సిపి సిటీ ఆఫీసులో సిటీ ఇన్ చార్జ్ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ని సూళ్లూరుపేట మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య కలిశారు. ఈ సందర్భంగా వారు పలు అంశాలపై చర్చించారు



# ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి క్రికెట్ కప్ టోర్నమెంట్..
## విజేతలను అభినందించిన.. ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి.



**నెల్లూరు అక్టోబర్ 10 పెన్ పవర్ నెల్లూరు బ్యూరో**
9వ డివిజన్ నవాబు పేటలో జరిగిన ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి క్రికెట్ కప్ టోర్నమెంట్.. విజేతలను..నెల్లూరు వైసిపి సిటీ ఆఫీసులో .. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు సిటీ ఇన్ చార్జ్ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి శనివారం అభినందించారు.
ఈ సందర్భంగా టోర్నమెంట్ నిర్వాహకులు బిలాల్ తో.. కలిసి విన్నర్లు, రన్నర్లకు, బహుమతులను అందజేశారు.
విన్నర్స్ కు మొదటి బహుమతి గా 20,000 వేల రూపాయలు, రన్నర్ కు రెండవ బహుమతిగా 10,000 నగదు బహుమతిని చంద్రశేఖర్ రెడ్డి అందజేశారు.
యువత క్రీడా స్ఫూర్తితో.. మెలుగుతూ క్రీడల్లో రాణించడం ..ఎంతో సంతోషకరమని ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి అన్నారు.
రాబోయే రోజుల్లో.. యువత మరిన్ని టోర్నమెంట్ లలో పాల్గొని.. జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావాలని వారు ఆకాంక్షించారు.

# ఎంపీ మద్దెల గురుమూర్తి తండ్రి మునికృష్ణయ్యకు వైసీపీ నేతల పరామర్శ



గూడూరు, పెన్ పవర్,అక్టోబర్,10:
తిరుపతి పార్లమెంట్ సభ్యులు మద్దెల గురుమూర్తి తండ్రి మునికృష్ణయ్య అనారోగ్యంతో చెన్నైలోని అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ నేపథ్యంలో శనివారం గూడూరు నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి బూదూరు గురవయ్య, వైసీపీ నాయకులు యద్దల నరేంద్రరెడ్డి, యద్దల సింహారెడ్డి ఆసుపత్రికి వెళ్లి మునికృష్ణయ్యను పరామర్శించారు.
ఈ సందర్భంగా ఎంపీ మద్దెల గురుమూర్తితో మాట్లాడిన వారు ఆయన తండ్రి ఆరోగ్య పరిస్థితిని, అనారోగ్యానికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. మునికృష్ణయ్య త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని ఆకాంక్షించారు. ఎంపీ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, ఈ క్లిష్ట సమయంలో వారికి అండగా ఉంటామని నాయకులు భరోసా కల్పించారు. ఈ పరామర్శ కార్యక్రమంలో గూడూరు నియోజకవర్గ వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## దశయ్య కుటుంబానికి బొజ్జల కుటుంబం అండగా ఉంటుంది!





- తెలుగు యువత నాయకుడు రామచంద్ర గౌడ్‌కు ఫోన్‌లో పరామర్శించి ధైర్యం చెప్పిన బొజ్జల రిషిత రెడ్డి

**శ్రీకాళహస్తి, పెన్ పవర్, అక్టోబర్ 10:**
శ్రీకాళహస్తి పట్టణంలోని ఏఎం పుత్తూరు 35వ వార్డుకు చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు దశయ్య సతీమణి తిరుకాల హేమలత మృతి పట్ల ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సతీమణి శ్రీమతి బొజ్జల రిషిత రెడ్డి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా హేమలత కుమారుడు, తెలుగు యువత నాయకుడు తిరుకాల రామచంద్ర గౌడ్‌కు ఫోన్ ద్వారా పరామర్శించి, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.
ఈ విషాద సమయంలో ధైర్యంగా ఉండాలని, కుటుంబ సభ్యులు మనోధైర్యాన్ని కోల్పోకూడదని రామచంద్ర గౌడ్‌కు రిషిత రెడ్డి భరోసా ఇచ్చారు. తెలుగుదేశం పార్టీతో పాటు బొజ్జల కుటుంబం ఎల్లప్పుడూ మీకు అండగా ఉంటుందని, కష్టకాలంలో కుటుంబానికి తోడుగా నిలుస్తామని ఆమె ధైర్యం చెప్పారు.
అనంతరం తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు విజయకుమార్, క్లస్టర్ ఇన్‌చార్జి కంటా రమేష్ తదితరులు హేమలత భౌతికకాయానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆమె మృతి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ, పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. దుఃఖంలో ఉన్న కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, వారికి మనోధైర్యాన్ని కల్పించారు.
కష్టకాలంలో అండగా నిలవడమే నిజమైన మానవత్వం!
ప్రజా జీవితంలో రాజకీయ బాధ్యతలతో పాటు ఆపదలో ఉన్నవారిని పరామర్శించడం, బాధిత కుటుంబాలకు ధైర్యం చెప్పడం మానవీయ విలువలకు నిదర్శనమని ఈ సందర్భంగా పార్టీ నాయకులు పేర్కొన్నారు. రామచంద్ర గౌడ్ కుటుంబానికి తెలుగుదేశం పార్టీ, బొజ్జల కుటుంబం అండగా ఉంటాయని స్పష్టం చేశారు.

## ఎస్టీ కాలనీ డ్రైనేజ్ సమస్యకు పరిష్కారం దిశగా అడుగులు!

- రూ.30 లక్షలతో నూతన మురుగు కాలువ నిర్మాణానికి భూమిపూజ
- ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆదేశాలతో అభివృద్ధి పనులకు శ్రీకారం



**శ్రీకాళహస్తి ,పెన్ పవర్, అక్టోబర్ 10:**
శ్రీకాళహస్తి పట్టణంలోని 33వ వార్డు పరిధిలో ఉన్న ఎస్టీ కాలనీలో ఎన్నో సంవత్సరాలుగా నెలకొన్న డ్రైనేజ్ సమస్యకు పరిష్కారం చూపే దిశగా నూతన మురుగు కాలువ నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. గౌరవ శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి గారి ఆదేశాల మేరకు, దాదాపు రూ. 30 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న డ్రైనేజ్ నిర్మాణ పనులకు భూమిపూజ నిర్వహించారు.
పట్టణ అధ్యక్షుడు జి. విజయ్ కుమార్, క్లస్టర్ ఇన్‌చార్జ్ కంట రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యతనిస్తూ నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు.
**ప్రజల దీర్ఘకాలిక సమస్యకు పరిష్కారం దిశగా..**
ఎస్టీ కాలనీలో సరైన మురుగు కాలువల సౌకర్యం లేకపోవడంతో కాలనీవాసులు ఎన్నో సంవత్సరాలుగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మురుగునీటి పారుదల సక్రమంగా లేకపోవడం వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను దృష్టిలో ఉంచుకుని నూతన డ్రైనేజ్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయించారు. ఈ నిర్మాణం పూర్తయితే కాలనీలో మురుగునీటి పారుదల సమస్య తగ్గడంతో పాటు పరిసరాల పరిశుభ్రత మెరుగుపడేందుకు అవకాశం ఉంటుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.
ప్రజల అవసరాలను గుర్తించి, సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టడంలో భాగంగా ఈ పనులు ప్రారంభం కావడం పట్ల ఎస్టీ కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. తమ కాలనీ సమస్యను గుర్తించి నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.
ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడం, కాలనీల్లో పారిశుధ్యాన్ని మెరుగుపరచడం, దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న స్థానిక సమస్యలకు పరిష్కారం చూపడం పట్టణాభివృద్ధిలో కీలకమైన అంశాలు. ఈ నేపథ్యంలో ఎస్టీ కాలనీలో చేపట్టిన డ్రైనేజ్ నిర్మాణ పనులు స్థానికులకు ఎంతగానో ఉపయోగపడతాయని భావిస్తున్నారు.
కార్యక్రమంలో పాల్గొన్నవారు
ఈ భూమిపూజ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కృష్ణారెడ్డి, కాసరం రమేష్, యూనిట్ ఇన్‌చార్జ్ ఆర్ముగం, హరి, పోలూరు శ్రీనివాసరెడ్డి, రాకేష్, కన్నవరం హరిబాబు, సునీల్, షణ్ముగం, ఎమ్మెస్ రెడ్డితో పాటు మున్సిపల్ డీఈ, ఏఈ, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ బాలిక దినోత్సవం!








- బాలికల విద్యకు ప్రోత్సాహం.. బాల్యవివాహాల నిర్మూలనకు ప్రతిజ్ఞ!
- బాలికలకు విద్యే భవిష్యత్తుకు బాట.. వారి హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత: ప్రగతి సంస్థ ప్రతినిధులు

**శ్రీకాళహస్తి రూరల్, పెన్ పవర్, అక్టోబర్ 10:**
శ్రీకాళహస్తి రూరల్ మండలం బీవీ పురం గిరిజన కాలనీలో ప్రగతి స్వచ్ఛంద సంస్థ, క్రై సంస్థ సహకారంతో అంతర్జాతీయ బాలిక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాలికల విద్య, ఆరోగ్యం, భద్రత, హక్కుల పరిరక్షణతో పాటు బాల్యవివాహాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. బాలికలు విద్యావంతులై అన్ని రంగాల్లో రాణించి, తమ లక్ష్యాలను సాధిస్తూ సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా పలువురు వక్తలు పిలుపునిచ్చారు.
బాలికల అభ్యున్నతికి విద్యే పునాది: చంద్రశేఖర్
ఈ సందర్భంగా ప్రగతి స్వచ్ఛంద సంస్థ కోఆర్డినేటర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ.. నేటి బాలికలే రేపటి సమాజానికి మార్గదర్శకులని పేర్కొన్నారు. బాలికలు ఇప్పటికే అనేక రంగాల్లో తమ ప్రతిభను చాటుకుంటూ ఉన్నత స్థానాలను అధిరోహిస్తున్నారని తెలిపారు. ప్రతి బాలిక విద్యను అభ్యసించి, ప్రభుత్వం కల్పిస్తున్న విద్యా సౌకర్యాలు, సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్య ద్వారా ఆత్మవిశ్వాసం, స్వావలంబన పెంపొందించుకొని జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.
గ్రామీణ ప్రాంతాల్లో కొందరు తల్లిదండ్రులు చిన్న వయసులోనే బాలికలకు వివాహాలు జరిపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బాల్యవివాహాల వల్ల బాలికలు విద్యకు దూరమవడంతో పాటు వారి ఆరోగ్యం, భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం పడుతుందని తెలిపారు. చిన్న వయసులో గర్భధారణ కారణంగా తల్లీబిడ్డల ఆరోగ్యానికి ప్రమాదాలు ఎదురయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు. తల్లిదండ్రులు బాలికల చదువుకు ప్రాధాన్యతనిస్తూ, వారి ఆశయాలను ప్రోత్సహించాలని కోరారు.
బాల్యవివాహాలు సామాజిక సమస్య.. అందరూ బాధ్యత తీసుకోవాలి: శిరీష
ప్రగతి సంస్థ మహిళా కోఆర్డినేటర్ శిరీష మాట్లాడుతూ.. బాలికల హక్కులను కాపాడటం, వారిపై జరిగే వివక్షను అరికట్టడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. బాల్యవివాహాల నిషేధ చట్టం2006, బాల కార్మికుల నిషేధం మరియు నియంత్రణ చట్టం1986, లైంగిక నేరాల నుంచి బాలల రక్షణ చట్టం2012 (పోక్సో చట్టం) వంటి చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.
బాలికలపై లైంగిక వేధింపులకు పాల్పడటం, లైంగిక దాడులకు ప్రయత్నించడం చట్టరీత్యా నేరమని పేర్కొంటూ, పిల్లల భద్రత విషయంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బాల్యవివాహాలు బాలికల విద్య, ఆరోగ్యం, వ్యక్తిగత అభివృద్ధిపై ప్రతికూల ప్రభావం చూపుతాయని వివరించారు.
బాల్యవివాహం ఒక కుటుంబ సమస్య మాత్రమే కాదు.. సామాజిక సమస్య అని పేర్కొన్న ఆమె, ప్రతి గ్రామంలో బాలికల విద్యను కొనసాగించేలా తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. బాలికలకు చదువుకునే అవకాశం కల్పించి, వారి అభిరుచులు, ఆశయాలకు అనుగుణంగా ఎదిగేందుకు ప్రోత్సాహం అందించాలని కోరారు.
బాలికల విద్యకు మద్దతుగా ప్రతిజ్ఞ.. మానవహారం
కార్యక్రమంలో భాగంగా బాలికల విద్య, సంరక్షణ, బాల్యవివాహాల నిర్మూలనపై అవగాహన కల్పిస్తూ నినాదాలు చేశారు. “బాలికల చదువును ప్రోత్సహిద్దాం.. బాల్యవివాహాలను వ్యతిరేకిద్దాం” అంటూ ప్రతిజ్ఞ చేశారు. అనంతరం బాలికల హక్కుల పరిరక్షణ, విద్య ప్రాధాన్యతను చాటిచెప్పేందుకు మానవహారం నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో ప్రగతి సంస్థ కో-కన్వీనర్లు రామచంద్ర, వెంకటేష్, మురుగయ్య, ఎస్ఎంసీ కమిటీ సభ్యుడు చలపతి, గ్రామస్తులు, బాలికలు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## మహాలయ అమావాస్య సందర్భంగా శ్రీ లక్ష్మీ హయగ్రీవ దేవస్థానంలో అన్నప్రసాద వితరణ, వస్త్రదానం భక్తి భావంతో అన్నదానం.. సేవా సంకల్పంతో వస్త్రదానం!





**ఏర్పేడు, పెన్ పవర్, అక్టోబర్ 10:**
మహాలయ అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకుని మఠ్రిమందలోని శ్రీ లక్ష్మీ హయగ్రీవ దేవస్థానంలో భక్తిశ్రద్ధలతో అన్నప్రసాద వితరణ, వస్త్రదాన కార్యక్రమాలను నిర్వహించారు. మహాలయ అమావాస్య పితృదేవతలను స్మరించుకునే పవిత్రమైన రోజుగా భావిస్తారు. ఈ శుభసందర్భంగా అన్నదానం, వస్త్రదానం వంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ఆధ్యాత్మికతతో పాటు మానవతా విలువలను చాటిచెప్పారు.
అన్నదానం మహాదానమనే స్ఫూర్తితో భక్తులకు అన్నప్రసాదాన్ని అందించడంతో పాటు, అవసరమైన వారికి వస్త్రాలను దానం చేసి సేవాభావాన్ని చాటుకున్నారు.
ఆధ్యాత్మిక చింతనతో పాటు సేవా కార్యక్రమాలకు నిలయంగా శ్రీ లక్ష్మీ హయగ్రీవ దేవస్థానం నిలవడం అభినందనీయం. ఇటువంటి ధార్మిక, సేవా కార్యక్రమాలు సమాజంలో దానగుణాన్ని, సాటి మనిషికి సహాయం చేయాలనే స్ఫూర్తిని పెంపొందిస్తాయి.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన టీడీపీ సీనియర్ నాయకుడు నాగేశ్వరరావుకు పరామర్శ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న ఏర్పేడు మండల టీడీపీ అధ్యక్షుడు నాగరాజు నాయుడు





**ఏర్పేడు, పెన్ పవర్, అక్టోబర్ 10:**
ఏర్పేడు మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు డి. నాగేశ్వరరావు ఇటీవల మోటార్ సైకిల్ ప్రమాదంలో గాయపడి, వైద్యం అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న ఏర్పేడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నాగరాజు నాయుడు శనివారం ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు.
ఈ సందర్భంగా నాగేశ్వరరావును ఆప్యాయంగా పలకరించి, ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ప్రమాదం జరిగిన తీరును, ప్రస్తుతం ఆరోగ్యం ఎలా ఉందనే విషయాలను తెలుసుకుని, త్వరగా కోలుకొని సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి సాధారణ జీవితాన్ని కొనసాగించాలని ఆకాంక్షించారు.
పార్టీ కోసం అంకితభావంతో పనిచేసే నాయకులు, కార్యకర్తలకు కష్టసమయాల్లో అండగా నిలవడం తమ బాధ్యత అని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు. పరస్పర ఆప్యాయత, ఐక్యత, సహకారంతో పార్టీ శ్రేణులు ముందుకు సాగాలని ఆకాంక్షించారు.
ఈ పరామర్శ కార్యక్రమంలో ఏర్పేడు మండల పార్టీ అధ్యక్షుడు నాగరాజు నాయుడుతో పాటు యూనిట్ ఇన్‌చార్జి రాచేటి సుబ్రహ్మణ్యం, మాజీ సర్పంచ్ గుణ యాదవ్, బూత్ ఇన్‌చార్జి కేకే రమణ, మనోహర్ నాయుడు, నారాయణ, సుబ్రహ్మణ్యం తదితర టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## నూతన డీఎస్పీ బి. పావనికి జనసేన నాయకుల ఘన స్వాగతం!

- శాంతిభద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖకు సంపూర్ణ సహకారం అందిస్తాం: జనసేన నాయకులు



**శ్రీకాళహస్తి, పెన్ పవర్, అక్టోబర్ 10:**
శ్రీకాళహస్తి నూతన డీఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన శ్రీమతి బి. పావనిని శ్రీకాళహస్తి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆమెకు దుశ్శాలువా కప్పి, పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలియజేశారు.
ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకులు మాట్లాడుతూ, శ్రీకాళహస్తి ప్రాంతంలో శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజల భద్రత, నేరాల నియంత్రణ వంటి అంశాల్లో పోలీస్ శాఖ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందిస్తూ, ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో జీవించేలా చర్యలు తీసుకోవాలని ఆకాంక్షించారు.
నూతన డీఎస్పీ బి. పావని నాయకత్వంలో పోలీస్ శాఖ మరింత సమర్థవంతంగా పనిచేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.
ప్రజా భద్రతే ప్రథమ లక్ష్యం
ప్రజలకు, పోలీస్ శాఖకు మధ్య సత్సంబంధాలు బలోపేతం కావడం ద్వారా అనేక సమస్యలకు సత్వర పరిష్కారం లభిస్తుందని జనసేన నాయకులు అభిప్రాయపడ్డారు. శాంతిభద్రతల పరిరక్షణలో పోలీస్ శాఖ చేపట్టే కార్యక్రమాలకు జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు తమవంతు సహకారం అందిస్తారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం, సామాజిక బాధ్యత, సమాజంలో శాంతియుత వాతావరణం నెలకొల్పడం వంటి అంశాల్లో పోలీస్ శాఖతో సమన్వయంతో ముందుకు సాగుతామని స్పష్టం చేశారు.
నూతన డీఎస్పీగా బాధ్యతలు చేపట్టిన బి. పావనికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆమె పదవీకాలంలో శ్రీకాళహస్తి ప్రాంతంలో శాంతిభద్రతలు మరింత మెరుగుపడాలని ఆకాంక్షించారు.
ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ శ్రీకాళహస్తి పట్టణ అధ్యక్షుడు తోట గణేష్, జనసేన నాయకుడు కావలి శివకుమార్, బలిజ సేన అధ్యక్షుడు, జనసేన నాయకుడు కుప్పాల వెంకటేష్ (దుమ్ము రాయల్), దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## ధన్వంతరి జయంతికి రాష్ట్ర ప్రభుత్వం అధికారిక గుర్తింపు కల్పించాలి!

- నాయీ బ్రాహ్మణ సమాజ చిరకాల వాంఛను నెరవేర్చాలి
- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు కోట చంద్రశేఖర్ విజ్ఞప్తి



శ్రీకాళహస్తి,పెన్ పవర్,అక్టోబర్ 10:
హిందూ సంప్రదాయంలో ఆయుర్వేద వైద్యానికి, ఆరోగ్య పరిరక్షణకు ప్రతీకగా పూజలందుకుంటున్న శ్రీ ధన్వంతరి స్వామి జయంతి విశిష్టతను గుర్తించి, రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంట్ సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు విజ్ఞప్తి చేశారు.
పురాణ ఇతిహాసాల ప్రకారం శ్రీ మహావిష్ణువు అవతారంగా, ఆయుర్వేద వైద్యానికి ఆదిదేవుడిగా భావించే శ్రీ ధన్వంతరి స్వామికి హిందూ సమాజంలో విశిష్ట స్థానం ఉందని ఆయన పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణకు, ఆయుర్వేద వైద్య విధానాల ప్రాచుర్యానికి ప్రతీకగా నిలిచే ధన్వంతరి జయంతిని రాష్ట్రవ్యాప్తంగా అధికారికంగా నిర్వహించడం ద్వారా ఆధ్యాత్మిక సంప్రదాయాలకు, వైద్య వారసత్వానికి తగిన గుర్తింపు లభిస్తుందని తెలిపారు.గత ఎన్నికల సమయంలో తెలుగుదేశం పార్టీ ఇచ్చిన హామీ మేరకు ధన్వంతరి జయంతిని అధికారికంగా నిర్వహించేందుకు ప్రభుత్వం తగిన ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు. నాయీ బ్రాహ్మణ సమాజం శ్రీ ధన్వంతరి స్వామిని తమ కులదైవంగా, వైద్య నారాయణుడిగా ఆరాధిస్తుందని, ఈ జయంతికి అధికారిక గుర్తింపు కల్పించాలన్నది ఆ సమాజం చిరకాల వాంఛ అని వివరించారు.ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేసి, నాయీ బ్రాహ్మణుల మనోభావాలను గౌరవించాలని కోట చంద్రశేఖర్ కోరారు. ధన్వంతరి జయంతిని ప్రభుత్వ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని, ఇందుకోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ధన్వంతరి జయంతికి అధికారిక గుర్తింపు కల్పించడం ద్వారా నాయీ బ్రాహ్మణ సమాజం చిరకాల ఆకాంక్ష నెరవేరడంతో పాటు, ఆయుర్వేద వైద్య సంప్రదాయాల గొప్పతనం భావితరాలకు తెలియజేసే అవకాశం కలుగుతుందని కోట చంద్రశేఖర్ ఆశాభావం వ్యక్తం చేశారు.

## శ్రీకాళహస్తిలో ఆటో, బస్సు డ్రైవర్లకు అవగాహన మహిళలు, చిన్నారుల భద్రతకు ప్రాధాన్యం.. ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి!

**శ్రీకాళహస్తి, పెన్ పవర్ ,అక్టోబర్ 10:**
పట్టణంలో ఆటో, బస్సు డ్రైవర్లకు శ్రీకాళహస్తి డీఎస్పీ పవని ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈసందర్భంగామహిళలు, చిన్నారులపై వేధింపుల నివారణ, మాదకద్రవ్యాల వినియోగం, ట్రాఫిక్‌నిబంధనలఅమలు, శాంతిభద్రతల పరిరక్షణపై అవగాహన కల్పించారు.
అనుమానాస్పద కార్యకలాపాలు, మాదకద్రవ్యాల అక్రమ రవాణా, మహిళలు, చిన్నారులపై వేధింపులు వంటి అంశాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు..
ప్రజల భద్రతకు భంగం కలిగించే చర్యలను గుర్తించి, పోలీసుల దృష్టికి తీసుకురావాలని కోరారు.
ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చడంలో ఆటో, బస్సు డ్రైవర్ల పాత్ర కీలకమని పేర్కొన్నారు.
ప్రయాణికులతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ, ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించాలని సూచించారు. ముఖ్యంగా మహిళలు, చిన్నారుల భద్రతవిషయంలోబాధ్యతాయుతంగావ్యవహరించాలని తెలిపారు.
ప్రజల భద్రతే లక్ష్యంగా పోలీసుల సూచనలు పాటిస్తూ, నేరాల నియంత్రణకు సహకరించాలని డ్రైవర్లకు పిలుపునిచ్చారు.



# శ్రీకాళహస్తిలో భక్తిశ్రద్ధలతో పితృకార్యాలు

**- మహాలయ అమావాస్య సందర్భంగా స్వర్ణముఖి నది తీరంలో పిండప్రదానాలు.. పితృదేవతలకు తర్పణాలు సమర్పించిన భక్తులు**

**శ్రీకాళహస్తి, పెన్ పవర్, అక్టోబర్ 10:**
మహాలయ అమావాస్యను పురస్కరించుకుని శ్రీకాళహస్తి క్షేత్రంలో భక్తులు భక్తిశ్రద్ధలతో పితృకార్యాలు నిర్వహించారు.
శ్రీకాళహస్తిలోని కర్మక్రియల మండపం, స్వర్ణముఖి నది తీరంలో ఉదయం నుంచే భక్తుల సందడి నెలకొంది. వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో తరలివచ్చినభక్తులుతమపూర్వీకులను స్మరించుకుంటూ పిండప్రదానాలు,తర్పణాలు,శ్రాద్ధకర్మలునిర్వహించారు మహాలయ అమావాస్య రోజున పితృదేవతలకు తర్పణాలు సమర్పించడం, పిండప్రదానాలు చేయడం వల్ల పూర్వీకుల ఆశీస్సులు లభిస్తాయని భక్తుల విశ్వాసం. ఈ నేపథ్యంలో భక్తులు స్వర్ణముఖి నదిలో పుణ్యస్నానాలు ఆచరించి, సంప్రదాయబద్ధంగా పితృకార్యాలు నిర్వహించారు. అనంతరం పేదలకు అన్నదానం, వస్త్రదానం వంటి దానధర్మాలు చేపట్టి పూర్వీకుల ఆత్మశాంతిని కోరుకున్నారు.
మహాలయ అమావాస్య సందర్భంగా శ్రీకాళహస్తిలోని పితృకర్మల మండపాలు, స్వర్ణముఖి నది పరిసరాలు భక్తులతో సందడిగా మారాయి. భక్తులు తమ కుటుంబ సంప్రదాయాలకు అనుగుణంగా



పితృదేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆధ్యాత్మిక భక్తిని చాటుకున్నారు.

# శ్రీకాళహస్తిలో అంగరంగ వైభవంగా దేవస్థానం చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్ జన్మదిన వేడుకలు!

## పలుచోట్ల అన్నదాన కార్యక్రమాలు.. అభిమానుల మధ్య కేక్ కటింగ్ వేడుకలు!







**శ్రీకాళహస్తి, పెన్ పవర్, అక్టోబర్ 10:**
శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్ జన్మదిన వేడుకలు శ్రీకాళహస్తి పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన అభిమానులు, అనుచరులు పలు ప్రాంతాల్లో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టి తమ అభిమానాన్ని చాటుకున్నారు. జన్మదిన వేడుకల్లో భాగంగా అన్నదాన కార్యక్రమాలు, కేక్ కటింగ్ వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి.
శ్రీకాళహస్తి పట్టణంలోని ఎం.ఎం. వాడ, మంచినీళ్లగుంట, పెళ్లి మండపం, గోపురం ఫస్ట్ గేట్, బహదూర్ పేటతో పాటు పలు ప్రాంతాల్లో అభిమానులు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికులకు, ప్రజలకు అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు. పలు ప్రాంతాల్లో అభిమానులు, అనుచరుల సమక్షంలో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.
తమ అభిమాన నాయకుడి జన్మదినాన్ని పురస్కరించుకుని వివిధ ప్రాంతాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా అభిమానులు తమ ఆనందాన్ని పంచుకున్నారు. అన్నదాన కార్యక్రమాల ద్వారా పలువురికి భోజనం అందించడం, వేడుకల్లో స్థానికులను భాగస్వాములను చేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.
చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్ జన్మదిన వేడుకలు శ్రీకాళహస్తి పట్టణంలో పండుగ వాతావరణాన్ని తలపించగా, పలు ప్రాంతాల్లో జరిగిన అన్నదాన కార్యక్రమాలు, కేక్ కటింగ్ వేడుకలతో అభిమానుల్లో ఉత్సాహం నెలకొంది.

# తిరుమల కొండలపై విద్యుత్ కాంతుల వైభవం!



**దేదీప్యమానంగా వెలిగిపోతున్న ఏడుకొండలు.. భక్తులకు కనువిందు చేస్తున్న శ్రీవారి బ్రహ్మోత్సవాల అలంకరణ!**





**తిరుమల, పెన్ పవర్ ,అక్టోబర్ 10:**
కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వర స్వామివారి బ్రహ్మోత్సవాల సందర్భంగా తిరుమల పుణ్యక్షేత్రం విద్యుత్ దీపాల వెలుగులతో సరికొత్త శోభను సంతరించుకుంది. రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించిన తిరుమల కొండలు రాత్రివేళ అద్భుతమైన ఆధ్యాత్మిక దృశ్యాన్ని ఆవిష్కరిస్తూ భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. ఎటుచూసినా కాంతులీనుతున్న దీపాల అలంకరణతో ఏడుకొండలు దేదీప్యమానంగా వెలిగిపోతూ ఆధ్యాత్మిక వైభవానికి ప్రతీకగా నిలుస్తున్నాయి.
బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని తిరుమలలో చేపట్టిన విద్యుత్ దీపాల అలంకరణ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. కొండలపై, ఆలయ పరిసరాల్లో ఏర్పాటు చేసిన విద్యుత్ కాంతులు తిరుమల అందాలను మరింత ఇనుమడింపజేస్తున్నాయి. రాత్రి వేళల్లో విద్యుత్ దీపాల వెలుగుల్లో మెరిసిపోతున్న తిరుమల దివ్యక్షేత్రం భక్తులకు మరపురాని అనుభూతిని అందిస్తోంది.
శ్రీవారి దర్శనార్థం తిరుమలకు తరలివచ్చే భక్తులు ఈ అద్భుతమైన దీపాల అలంకరణను చూసి భక్తిపారవశ్యంలో మునిగిపోతున్నారు. ఆధ్యాత్మికతను ప్రతిబింబించే విద్యుత్ కాంతులు, పర్వత శ్రేణుల అందాలు కలగలిసి తిరుమలను దివ్యమైన కాంతివలయంగా మార్చేశాయి. బ్రహ్మోత్సవాల ఆధ్యాత్మిక వాతావరణానికి ఈ విద్యుత్ అలంకరణ మరింత ప్రత్యేకతను తీసుకొస్తోంది.
వెలుగులీనే తిరుమల కొండలు.. భక్తిభావాన్ని పెంపొందించే శ్రీవారి బ్రహ్మోత్సవాల వైభవం.. భక్తుల మనసుల్లో భక్తి, ఆనందాలను నింపుతూ తిరుమల క్షేత్రం ఆధ్యాత్మిక శోభతో విరాజిల్లుతోంది. శ్రీవారి బ్రహ్మోత్సవాల సందర్భంగా కొండలపై విరిసిన విద్యుత్ కాంతుల సోయగం చూపరులను మంత్రముగ్ధులను చేస్తూ, తిరుమల దివ్యక్షేత్ర వైభవాన్ని మరోసారి చాటిచెబుతోంది.

# నిన్న మెడికవర్ హైవే సమీపంలో పాస్‌ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణానికి శంకుస్థాపన..

## రేపు దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న పేదలకు శాశ్వత ఇళ్ళ పట్టాల పంపిణీ!



**- అడిగినా, అడగకున్నా అడుగడుగునా అభివృద్ధి అందిస్తున్న కూటమి ప్రభుత్వానికి అండగా నిలవండి కార్పొరేషన్**
**ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించండి...**
**- కిషోర్ గునుకుల విజయలక్ష్మి గునుకుల**



**నెల్లూరు అక్టోబర్ 10 పెన్ పవర్ నెల్లూరు బ్యూరో**
రాష్ట్రంలో అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న కూటమి ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలని, రానున్న నెల్లూరు నగర కార్పొరేషన్ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించి నగర అభివృద్ధికి మరింత బాటలు వేయాలని జనసేన పార్టీ నాయకులు కిషోర్ గునుకుల, వీరమహిళ విజయలక్ష్మి గునుకుల ప్రజలకు విజ్ఞప్తి చేశారు.
ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రజా సంక్షేమం, పారదర్శకత, ప్రజలకు జవాబుదారీతనంతో కూడిన పాలనకు ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతున్నారు.
నెల్లూరు నగరంలోని 21వ డివిజన్ (పాత 16వ డివిజన్) పరిధిలోని లక్ష్మీనగర్ ఎక్స్‌టెన్షన్ ప్రాంతాల్లో వారు నిర్వహిస్తున్న ప్రజా చైతన్య కార్యక్రమంలో భాగంగా ఈరోజు కూడా ఇంటింటికీ వెళ్లి స్థానికులను కలుసుకున్నారు. ప్రతి గడపను పలకరిస్తూ ప్రజల సమస్యలను తెలుసుకుని, కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు.
రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి, నెల్లూరు సిటీ ఎమ్మెల్యే డాక్టర్ పొంగూరు నారాయణ మార్గదర్శకత్వంలో నగరం మరింత అభివృద్ధి చెందుతుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. చారిత్రాత్మక రాజధాని నిర్మాణంతో పాటు నెల్లూరు నగరంలో మౌలిక సదుపాయాల కల్పన, అభివృద్ధి పనులు ముందుకు సాగుతున్నాయని తెలిపారు.
రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతం కావడంతో పాటు, నెల్లూరు నగర అభివృద్ధి, సుందరీకరణకు ప్రత్యేక ప్రాధాన్యత లభిస్తోందని పేర్కొన్నారు.
"నమ్మకం అంటే నారాయణ.. అభివృద్ధికి చిరునామా కూటమి ప్రభుత్వం" అని వారు పేర్కొన్నారు.
ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టితో రాష్ట్ర అభివృద్ధి, పెట్టుబడుల ఆకర్షణ, మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారం రాష్ట్ర అభివృద్ధికి మరింత బలాన్ని చేకూరుస్తోందని వివరించారు.
అభివృద్ధి పనులు నిరంతరాయంగా కొనసాగాలంటే ప్రజల భాగస్వామ్యం, ప్రజాప్రతినిధుల సహకారం ఎంతో అవసరమని కిషోర్ గునుకుల, విజయలక్ష్మి గునుకుల అన్నారు. ఎన్నికల సమయంలో రాజకీయ విమర్శల కంటే అభివృద్ధి, ప్రజా సంక్షేమాన్ని ప్రాతిపదికగా తీసుకుని నిర్ణయం తీసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.
నెల్లూరునగరాన్నిమరింత సుందరంగా, సౌకర్యవంతంగా తీర్చిదిద్దేందుకు కూటమి అభ్యర్థులకు మద్దతు తెలిపి, వారిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కిషోర్ గునుకుల, వీరమహిళ విజయలక్ష్మి గునుకుల, ప్రవల్లిక, ప్రశాంతి, శ్రీలక్ష్మి, సుప్రియ, కృష్ణవేణి, నాగేంద్ర బాలు, కృష్ణమోహన్ రెడ్డి, నరహరి, ప్రశాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రాయల చెరువు నిర్వాసిత బాధ్యత రైతులు, ఇన్పుట్ సబ్సిడీ నష్టపరిహారం కొరకు

## కేవీబీపురం, తహసీల్దార్ కార్యాలయం వద్ద బి కే ఎస్ ఆధ్వర్యంలో ఈనెల 12న ధర్నా...

**సూళ్లూరుపేట, పెన్ పవర్, అక్టోబర్ 10**
తిరుపతి జిల్లా కెవిబి పురం మండలంలోని రాయల చెరువు నిర్వాసిత బాధ్యత రైతులను ఈరోజు తిరుపతి జిల్లా భారతీయ కిసాన్ సంగ్ నాయకులు చెరువుకు గండిపడి, పొలాలు పంటలు దెబ్బతిని, గత 11 నెలలుగా ఇన్పుట్ సబ్సిడీ, నష్టపరిహారం నోచుకోని రైతులను ఆయా గ్రామాలకు వెళ్లి కలసి, మీకు అండగా ఉంటాము రైతులు కలిసి రావాలని మీ ఖాతాలో ఇన్పుట్ సబ్సిడీ, నష్ట పరిహారం వచ్చేంతవరకు పోరాడుతామని ఈ నెల 12వ తేదీన కే వి బి పురం మండల, తాసిల్దార్ కార్యాలయం వద్ద ఉదయం 10 గంటలకు ధర్నా కార్యక్రమం ఉంటుందని ప్రతి ఒక్క బాధ్యత రైతు ధర్నా కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసి నగదు తమ ఖాతాలో జమ అయ్యేంతవరకు పోరాటం చేయవలసిన అవసరం ఉంది కాబట్టి రైతులందరూ కలిసి రావలసినదిగా భారతీయ కిసాన్ సంఘ నాయకులు రైతులకు



పిలుపునివ్వడం జరిగింది బాధ్యత గ్రామాల రైతులందరూ తమ సంఘీ బావము తెలియజేస్తూ తామంతా పాల్గొంటామని భారతీయ కిసాన్ సంఘ నాయకులకు హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో భారతీయ కిసాన్ సంగ్ రాష్ట్ర కార్యదర్శి పాదర్తి రాజా రెడ్డి, భారతీయ కిసాన్ సంఘ్ జిల్లా సహకార దర్శి లోక్కు.చెంచు కృష్ణయ్య బాధ్యత రైతులు పాల్గొన్నారు.

# పాపానాయుడుపేటలో వైభవంగా శ్రీ వెంకటేశ్వర స్వామి గ్రామోత్సవం!

**- గజవాహనంపై స్వామివారి ఊరేగింపు.. 15 ఏళ్లుగా కొనసాగుతున్న ఆధ్యాత్మిక సంప్రదాయం**



**ఏర్పేడు, పెన్ పవర్, అక్టోబర్ 10:**
తిరుపతి జిల్లా పాపానాయుడుపేటలోని శ్రీ రామాంజనేయ స్వామి ఆలయంలో పెరటాసి మాసం నాలుగో శనివారం సందర్భంగా శ్రీ వెంకటేశ్వర స్వామివారి గ్రామోత్సవం భక్తిశ్రద్ధలతో ప్రారంభమైంది. శనివారం రాత్రి 7 గంటలకు గజవాహనంపై స్వామివారిని కొలువుదీర్చి గ్రామోత్సవాన్ని నిర్వహించారు.
కమిటీ సభ్యులు గత 15 సంవత్సరాలుగా ఈ ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం స్వామివారిని గ్రామవీధుల్లో ఊరేగించడం ఆనవాయితీగా కొనసాగిస్తున్నారు. ఏటా పెరటాసి మాసంలో నిర్వహించే ఈ ఉత్సవం భక్తుల్లో ఆధ్యాత్మిక ఆనందాన్ని నింపుతోంది.
స్వామివారి గజవాహన సేవ భక్తులకు కనులపండువగా నిలుస్తుండగా, సంప్రదాయబద్ధంగా కొనసాగుతున్న ఈ వేడుకలు గ్రామంలో భక్తి వాతావరణాన్ని వెల్లివిరిసేలా చేస్తున్నాయి. తరతరాలుగా వస్తున్న ఆధ్యాత్మిక సంప్రదాయాలను పరిరక్షిస్తూ కమిటీ సభ్యులు ఉత్సవాలను నిర్వహించడం అభినందనీయమని భక్తులు పేర్కొంటున్నారు.

# మోహిద్దీన్ షావలి గంధ మహోత్సవానికి హాజరైన..

## పర్వత రెడ్డి రాణా ప్రమోద్ రెడ్డి.





**నెల్లూరు అక్టోబర్ 10 పెన్ పవర్ నెల్లూరు బ్యూరో**
రంగనాయకులపేటలో భక్తిశ్రద్ధలతో నిర్వహించిన సయ్యద్ మోహిద్దీన్ షావలి ఖాదరి దర్గా గంధ మహోత్సవానికి వైసీపీ రాష్ట్ర కార్యదర్శి పెర్నాటి కోటేశ్వరరెడ్డి తో కలిసి.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు సిటీ ఇన్ చార్జ్ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తనయులు పర్వత రెడ్డి రాణా ప్రమోద్ రెడ్డి హాజరయ్యారు.
ఈ సందర్భంగా 52వ డివిజన్ వైసీపీ ఇన్‌చార్జ్ లిమహబూబ్ బాషా లి , డివిజన్ కోఆర్డినేటర్ లికందుకూరి రమేష్ లి వారికి ఘనస్వాగతం పలికారు.
అనంతరం దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన రాణా ప్రమోద్ రెడ్డి .. మత పెద్దల ఆశీస్సులు అందుకున్నారు.
ఈ కార్యక్రమంలో వైసీపీ డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గూడూరులో వీధికుక్కల బెడద.. ప్రజల్లో ఆందోళన!

**రేబిస్ లక్షణాలతో కుక్కలు సంచారం.. తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజల డిమాండ్**

**గూడూరు, పెన్ పవర్, అక్టోబర్,10:**
పట్టణంలోని పలు ప్రాంతాల్లో రేబిస్ వ్యాధి లక్షణాలు ఉన్నట్లు అనుమానిస్తున్న కుక్కలు సంచరిస్తుండటంతో ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వీధికుక్కల దాడులతో చిన్నపిల్లలు,వృద్ధులు, ద్విచక్రవాహనదారులు భయాందోళనలకుగురవుతున్నారని స్థానికులు పేర్కొంటున్నారు.
ముఖ్యంగా రాత్రి వేళల్లో వీధికుక్కల సంచారం పెరగడంతో రహదారులపై రాకపోకలు సాగించేందుకు ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.
పట్టణంలో వీధికుక్కల బెడద రోజురోజుకూ పెరుగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ సమస్యపై పలుమార్లు ఫిర్యాదులు చేసినా ఆశించిన స్పందన కనిపించడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కుక్కల దాడుల కారణంగా ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు.
అధికారులు తక్షణమే స్పందించి, అనారోగ్యంతో ఉన్నట్లు అనుమానిస్తున్న కుక్కలను గుర్తించి పశువైద్యుల ద్వారా పరీక్షలు నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు. రేబిస్ నిర్ధారణ అయిన





కుక్కలకు నిబంధనల ప్రకారం తగిన చర్యలు చేపట్టాలని, వీధికుక్కలకు టీకాలు వేయడంతో పాటు వాటి నియంత్రణకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని డిమాండ్ చేస్తున్నారు.
ప్రజల ప్రాణ భద్రతను దృష్టిలో ఉంచుకుని మున్సిపల్ అధికారులు, పశువైద్య శాఖ సమన్వయంతో తక్షణ చర్యలు చేపట్టి వీధికుక్కల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని గూడూరు పట్టణ ప్రజలు కోరుతున్నారు.

# ఉర్దూ పాఠశాల చైర్మన్‌గా మౌలానా ఇబ్రాహీం నియామకం



గూడూరు, పెన్ పవర్, అక్టోబర్,10:
పట్టణంలోని సీఎస్ఎం హైస్కూల్ ప్రాంగణంలో ఉన్న ఉర్దూ పాఠశాల చైర్మన్‌గా మౌలానా ఇబ్రాహీం నియమితులయ్యారు. ఈ నియామకంతో పాఠశాల అభివృద్ధికి, విద్యార్థులకు మెరుగైన విద్యా సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తమవుతోంది.
ఉర్దూ పాఠశాల విద్యా అభివృద్ధికి, విద్యార్థుల సంక్షేమానికి చైర్మన్‌గా మౌలానా ఇబ్రాహీం తన వంతు సహకారం అందించాలని పలువురు ఆకాంక్షించారు. ఆయన నియామకం పట్ల శుభాకాంక్షలు తెలియజేశారు.

# ప్రపంచ అంతరిక్ష వారోత్సవ పోటీల్లో శ్రీ శాంతినికేతన్ విద్యార్థుల ప్రతిభ



**నంద్యాల ప్రతినిధి పెన్ పవర్ అక్టోబర్ 10**

నంద్యాల: ఎస్‌వీఆర్ ఇంజినీరింగ్ కళాశాల, నంద్యాలలో నిర్వహించిన ప్రపంచ అంతరిక్ష వారోత్సవం2026 (వరల్డ్ స్పేస్ వీక్ 2026) పోటీల్లో నంద్యాల క్రాంతినగర్‌లోని శ్రీ శాంతినికేతన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచి మూడు బహుమతులు సాధించారు.

స్టేట్ బోర్డు, సీబీఎస్ఈ విభాగాలకు చెందిన విద్యార్థులు ఈ విజయాలు సాధించి పాఠశాలకు కీర్తి ప్రతిష్ఠలు తీసుకొచ్చారు. సీబీఎస్ఈ విభాగానికి చెందిన ఐదో తరగతి విద్యార్థి హర్షవర్ధన్ డ్రాయింగ్ పోటీలో విజేతగా నిలిచాడు. ఎనిమిదో తరగతి సీబీఎస్ఈ విద్యార్థి మధుసాయి ఎక్స్‌టెంపోర్ స్పీచ్ పోటీలో బహుమతి సాధించాడు. అలాగే స్టేట్ బోర్డు విభాగానికి చెందిన ఎనిమిదో తరగతి విద్యార్థి పూర్ణచంద్ర ఎక్స్‌టెంపోర్ స్పీచ్ పోటీలో విజేతగా నిలిచి పాఠశాల ప్రతిభను చాటాడు.

విద్యార్థుల విజయాల పట్ల పాఠశాల కరస్పాండెంట్ రమ్య మేడమ్ హర్షం వ్యక్తం చేసి, విజేతలను అభినందించారు. విద్యార్థులను పోటీలకు సిద్ధం చేయడంలో కృషి చేసిన సైన్స్, ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులను కూడా ఆమె ప్రత్యేకంగా అభినందించారు.

విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, సృజనాత్మకత, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు ఇటువంటి పోటీలు ఎంతో దోహదపడతాయని పాఠశాల యాజమాన్యం పేర్కొంది. భవిష్యత్తులోనూ విద్యార్థులు ఇలాంటి పోటీల్లో పాల్గొని మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించింది.

# నంద్యాల మున్సిపల్ ఎన్నికల్లో మహిళలకే అవకాశం దక్కనుందా?.

**నంద్యాల ప్రతినిధి పెన్ పవర్ అక్టోబర్ 10**



నంద్యాల మున్సిపల్ ఎన్నికల రిజర్వేషన్ ప్రకటన వెలువడక ముందే వేడి,వేడి పులిహోరా తిన్నట్టు కనిపిస్తుంది.రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ ఎన్నికలు అన్ని పార్టీల్లో వేడి పుట్టిస్తున్నాయి.నిన్న ,మొన్నటి వరకు పలు అంశాలు తెరమీదకు రావడంతో సుప్రీం కోర్టు తీర్పుతో ఎన్నికలకు ఒక అడుగు ముందుకు పడింది.ఈ నేపథ్యంలోనే రిజర్వేషన్ల ప్రకటన సోమవారం ప్రకటించే అవకాశం కనిపిస్తుంది.

రిజర్వేషన్ వచ్చిన తర్వాత ఏ సామాజిక వర్గానికి వచ్చినా చైర్మెన్ గా పోటీ చేసే వారి పేర్లు భూతద్దం పెట్టి వెతికినా కనిపించడం లేదు.ఒక వేళ ఓసీ రిజర్వేషన్ వచ్చినా,బీసీ రిజర్వేషన్ వచ్చినా,ఎస్సీ రిజర్వేషన్ వచ్చినా ప్రజలతో సంబంధాలు,డబ్బు పెట్టే వారు రెండు పార్టీల్లో కనిపించడం లేదని అందరికీ తెలిసిన విషయం తెలిసిందే.టీడీపీ లో సత్తా కల్గిన నాయకులు ఉన్నా గ్రూప్ రాజకీయాలతో ప్రజల మద్దతు ఉన్న నాయకులకు అవకాశం ఇవ్వరు అనేది వాస్తవంగా కనిపిస్తుంది.మరో వైపు రెండు పార్టీల్లో ద్వితీయ స్థాయి నాయకులు కనిపించడం లేదు.ఎందుకంటే ఏ నాయకుడు వారి స్వార్థంతో ఇతరులను పైకి ఎదగనియారు అనేది వాస్తవం.టీడీపీ లో గ్రూపు రాజకీయాలు ఉన్నా మూడు సామాజిక వర్గాల నుంచి కొందరి పేర్లు అయినా బయట పడుతున్నారు.వైసిపి పార్టీ లో చూద్దాం అన్నా ఒక్క నాయకుడు పేరు వినిపించడం లేదు.గతంలో ఇద్దరు ప్రధాన నాయకులకు పదవు ఇస్తే ఏకు మేకు అవుతారని దూరం పెట్టడంతో ఒకరు పార్టీ మారిపోయారు,మరొకరు పార్టీలో ఉన్నా దూరంగా ఆయన పని ఆయన చేసుకుంటున్నారు.

వైసిపి లో శిల్పా కుటుంబం తప్పా మరెవరు కనిపించడం లేదు.టీడీపీ,వైసీపీ రెండు పార్టీల్లో నేతల కొరత స్పష్టంగా కనిపిస్తుంది.రెండు పార్టీల్లో సైతం మున్సిపల్ పీఠం దక్కించుకోవడానికిశాయశక్తులుప్రయత్నాలుసాగించేందు కు ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారు.2024 ఎన్నికల్లో టీడీపీ కి సహకరించిన నేతలను దూరం పెట్టడం ఒక వైపు ,మున్సిపల్ చైర్మెన్ ఎన్నికల్లో ఒకవేళ ఎవరైనా పోటీకి సిద్ధమైన సేతు ఇస్తారో లేదో అని కొందరు అధిష్టానం నిర్ణయానికి కట్టుబడి సైలెంట్ గా ఉన్నారు.

.రెండు పార్టీల్లో ఉన్న నాయకుల రాజకీయ జీవితానికి ఈ ఎన్నికలు అమృతం లా భావిస్తున్నారు.మున్సిపల్ ఎన్నికల్లో ఇరు పార్టీల్లోని ఆశావహులకు టికెట్లు దక్కక పోతేరాజకీయ భవిష్యత్తుకు ఫుల్ స్టాప్ పెట్టినట్టే అని భావిస్తున్నారు.ఇవన్నీ ఒక ఎత్తు అయితే ప్రభుత్వం ఈ ఎన్నికల్లో చైర్మెన్ ను ప్రజలు ఎన్నుకునే విధానం పెట్టడంతో ఖర్చు చూస్తే బైర్లు కమ్ముతాయి.ఓటర్లకు పంపిణీ ,ఖర్చు దాదాపు 20 కోట్ల పై మాటే అని కొందరు అన్ని కోట్లు పెట్టి పోటీలో నిలబడటం అవసరమా అంటున్నారు.

మరో వైపు కౌన్సిలర్ అభ్యర్థులుసైతం 30 నుంచి 40 లక్షలు ఖర్చుపెట్టిన కౌన్సిల్ లో పార్టీ నాయకులు చెప్పిందే మాట్లాడాలి కానీ స్వతంత్రం ఉండదు,పెట్టిన పెట్టుబడి రాదు అనే ఆలోచనలో పడ్డారు.రెండు పార్టీల్లో అసలైన నాయకు కనిపించకపోవడంతో ముచ్చటగా మూడో సారి మహిళలకు అవకాశం ఇచ్చే సూచనలు కనిపిస్తున్నాయి.

రాష్ట్ర వ్యాప్తంగా 123 ప్రాంతాల్లో మేయర్,చైర్మెన్ ఎన్నికలు జరుగుతాయి.కూటమి నియమావళి ప్రకారం అన్ని ప్రాంతాల్లో ఎమ్మెల్యే అభ్యర్థి కూటమిలో ఉన్నవారు లో టీడీపీ ఎమ్మెల్యే ఉన్న ప్రాంతాల్లో బీజేపీ కానీ జన సేన అభ్యర్థి కి చైర్మెన్ సీటు ఇవ్వాలని అప్పట్లో కూటమి నాయకుల మధ్య అంగీకారం ఉన్నట్టు సమాచారం.ప్రస్తుతం నంద్యాలలో బడా నాయకులు లేకపోవడం,ఉన్న వారు మౌనంగా ఉండడం,అంత ఖర్చు పెట్టలేకఎవరుముందుకురానిపరిస్థితిమహిళలకుఅవకాశం లభిస్తున్నట్టు తెలుస్తోంది.

చైర్మెన్ గా పోటీ లో కూటమిలో బిజెపి నంద్యాల జిల్లా అధ్యక్షులు అభిరుచి మధు సతీమణి మాధవీలత చైర్మెన్ రేసులో ఉన్నట్టు ఇటీవల ప్రకటించిన విషయం తెలిసిందే.కూటమి నియమావళి ప్రకారం బిజెపి కి అవకాశం ఇస్తే దేనికైనా వెనకాడని బిజెపి పెద్దలకు బిరుచి మధు చెప్పినట్టు తోస్తోంది.బిజెపి కి అవకాశం ఇస్తే గెలిచి చూపిస్తామని చెప్పినట్టు తెలుస్తోంది.ఇక వైసిపి లో బడా మేకులు లేకపోవడంతో తప్పని పరిస్థితుల్లో మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి సతీమణి నాగిని రెడ్డి బరిలో ఉండవచ్చని తెలుస్తోంది.అధిష్టానం కూడా శిల్పా నాగిని రెడ్డి కి ఇస్తాం అయితే పూర్తి మద్దతు ఇస్తామని అధిష్టానం చెప్పినట్టు సమాచారం.బీజేపీ,వైసిపి లో ఆ ఇద్దరు మహిళలు పోటీ చేస్తే రాజకీయం సైత రసవత్తరంగా ఉంటుందని రాజకీయ మేధావులు పేర్కొంటున్నారు.వీరిద్దరూ కాకుండా రెండు పార్టీల్లో ఎవరు నిలబడినా పోటీలో అంత కిక్కు ఉండదని భావిస్తున్నారు.రెండు పార్టీల్లో బలమైన నాయకులు లేకపోవడం మహిళలకు ప్రాధాన్యత కల్పించే దిశగా మహిళలకే కేటాయించే ఆలోచనలు నేతల మదిలో ఉన్నట్టు సమాచారం.ప్రజల మనసులో మాత్రం వీరిద్దరే ప్రస్తుత ఎన్నికల్లో సమ ఉజ్జీలు అని చర్చించుకుంటున్నారు.

బడా,బడా రాజకీయ నాయకులకు ఈ ఎన్నికలు రాజకీయ జీవితానికి ఫుల్ స్టాప్ పద్దతి అని చర్చించుకోవడం విశేషం.రిజర్వేషన్ల ప్రకటన వచ్చేవరకు ఎన్ని మలుపులు తిరుగుతాయి అని ఎదురుచూడడం మన వంతు.

# డాక్టర్ కాటసాని రామలింగారెడ్డి స్పోర్ట్స్ క్లబ్స్ ఏర్పాటు

## - కాటసాని కుమ్ముదారెడ్డి



**ఆళ్లగడ్డ పెన్ పవర్ అక్టోబర్ 10**

ఆళ్లగడ్డ పట్టణంలో వైద్యునిగా అంకల్ రెడ్డి బీఈడీ, డిగ్రీ, హై స్కూలు, టిటిసి విద్యాసంస్థల నిర్మాత , రాజకీయ నాయకునిగా ఆళ్లగడ్డ మున్సిపాలిటీ అభివృద్ధికి విశేష కృషి చేసి ఎంతోమందికి మార్గదర్శక నిలబడిన కీర్తిశేషులు స్వర్గీయ డాక్టర్ కాటసాని రామలింగారెడ్డి జ్ఞాపకార్థం వారి కుమార్తె కాటసాని కుముదా రెడ్డి ఆధ్వర్యంలో ఆళ్లగడ్డ పట్టణంలోని అంకాల రెడ్డి మెమోరియల్ డిగ్రీ కళాశాల ఆవరణంలో స్పోర్ట్స్ క్లబ్స్ ను ఏర్పాటు చేయనున్నారని కుముదారెడ్డి తెలియజేశారు. క్లబ్స్ లో అథ్లెటిక్స్ క్లోబ్స్ ఫుట్బాల్ క్లోబ్స్ క్రికెట్ క్లోబ్స్ ను ఏర్పాటు చేసి 6 సంవత్సరాల నుండి 14 సంవత్సరాల లోపు బాల బాలికలకు విశేష అనుభవం గల కోచ్ సమక్షంలో సెలక్షన్స్ నిర్వహించి వారికి క్రీడలలో ఉచితంగా శిక్షణ ఇప్పించడం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుతం ఉద్యోగ అవకాశాలలో విద్య తో పాటు క్రీడలలో కూడా రిజర్వేషన్లు ఉన్నాయని కావున క్రీడలలో ఆసక్తి కలిగిన విద్యార్థులు ఉచితంగా శిక్షణ తీసుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని కాటసాని కుముదా రెడ్డి పిలుపునిచ్చారు.

క్లబ్స్ యొక్క ఆర్గనైజేషన్ , మరియు అడ్మినిస్ట్రేషన్ కోచ్ డిపి సుబ్బారాయుడు ఎం. గురుస్వామి సమక్షంలో జరుగుతుందని డాక్టర్ , కాటసాని రామలింగారెడ్డి కుమార్తె కాటసాని కుముదా రెడ్డి తెలిపారు

కోచ్ డిపి సుబ్బారాయుడు మాట్లాడుతూ అక్టోబర్ 25 నుంచి 30వ తేదీ మధ్యల అథ్లెటిక్స్, ఫుట్బాల్, క్రికెట్ సంబంధిత డిప్లమా (ఎం.ఐ ఎస్ )కోచ్ ల సమక్షంలో సెలక్షన్స్ నిర్వహిస్తామన్నారు

# ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలి: సీపీఐ నేత సీవీఆర్ కుమార్

## శాంతియుత నిరసన చేస్తున్న వామపక్ష, విద్యార్థి సంఘాల నాయకుల అరెస్టు అప్రజాస్వామికం

**గూడూరు, పెన్ పవర్, అక్టోబర్,10:**

భారత ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలని సీపీఐ సీనియర్ నాయకులు సీవీఆర్ కుమార్ డిమాండ్ చేశారు. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఓటు చోరీకి వ్యతిరేకంగా శాంతియుతంగా నిరసన తెలియజేస్తున్న వామపక్ష పార్టీలు, విద్యార్థి సంఘాల నాయకులను అరెస్టు చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు.

ఈ సందర్భంగా సీవీఆర్ కుమార్ మాట్లాడుతూ, ఎన్నికల వ్యవస్థలో జరుగుతున్నాయని ఆరోపిస్తున్న అక్రమాలపై ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలిపే హక్కు ప్రతి ఒక్కరికీ ఉందన్నారు. ఓటు చోరీ ఆరోపణలపై సమాధానం చెప్పాల్సిన ఎన్నికల కమిషనర్‌పై చర్యలు తీసుకోకుండా, నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు, విద్యార్థులను అరెస్టు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.

ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద సీజేపీ ఆధ్వర్యంలో వామపక్ష పార్టీలు, విద్యార్థి సంఘాలు చేపట్టిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్న నాయకులను పోలీసులు రాత్రికి రాత్రే అదుపులోకి తీసుకుని నిర్బంధించడాన్ని ఆయన తప్పుబట్టారు. తప్పు చేశారని ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిపై చర్యలు తీసుకోవాల్సింది పోయి, ప్రశ్నించే గొంతులను అణచివేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్నారు.

ఎన్నికల కమిషనర్ రాజీనామా చేయాలని, ఎన్నికల వ్యవస్థపై ప్రజలకు విశ్వాసం కలిగించేలా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ప్రజలంతా ఐక్యంగా ఉద్యమించాలని




పిలుపునిచ్చారు. ఎన్నికల కమిషనర్ రాజీనామా చేసే వరకు తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ కన్వీనర్ యాదాల సునీల్, ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు సీవీఎల్, మస్తాన్, మహీర్, ఏడుకొండలు, శివ తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్సార్‌సీపీ కార్యకర్తలకు జగనన్న ఐడీ కార్డులే శ్రీరామరక్ష!







**- వార్డుల విభజనలో అన్యాయం జరిగితే న్యాయపోరాటం తప్పదు**
**- 2029లో వైఎస్సార్‌సీపీ అధికారంలోకి రావడం ఖాయం.. కార్యకర్తలకు అండగా ఉంటా**
**- మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి**

**శ్రీకాళహస్తి, పెన్ పవర్, అక్టోబర్ 10:**

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా నిలుస్తూ, పార్టీ బలోపేతమే లక్ష్యంగా ముందుకు సాగుతామని శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి స్పష్టం చేశారు. ఆంజనేయస్వామికి శ్రీరాముడు ఏ విధంగా రక్షగా నిలిచారో, వైఎస్సార్‌సీపీ కార్యకర్తలకు జగనన్న అందించే ఐడీ కార్డులు అదే విధంగా శ్రీరామరక్షగా నిలుస్తాయని ఆయన వ్యాఖ్యానించారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ విజయమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని పిలుపునిచ్చారు. శనివారం శ్రీకాళహస్తి పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో పట్టణ పార్టీ నాయకులు, కార్యకర్తలతో నిర్వహించిన విస్తృతస్థాయి ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. పార్టీ కోసం నిరంతరం కృషి చేస్తున్న నాయకులు, క్షేత్రస్థాయి కార్యకర్తలకు ఈ సందర్భంగా పార్టీ అధికారిక గుర్తింపు ఐడీ కార్డులను పంపిణీ చేశారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో పట్టణ రాజకీయాలు, వార్డుల విభజన, ప్రభుత్వ ఆసుపత్రిలో చోటుచేసుకున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న అవకతవకలు, రానున్న ఎన్నికల్లో పార్టీ అనుసరించాల్సిన వ్యూహాలపై ఆయన మాట్లాడారు.

**వార్డుల విభజనపై అభ్యంతరాలు.. అవసరమైతే కోర్టుకు వెళ్తాం**

శ్రీకాళహస్తి పట్టణంలోని వార్డుల విభజన ప్రక్రియపై తమకు అభ్యంతరాలు ఉన్నాయని బియ్యపు మధుసూదన్ రెడ్డి తెలిపారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించే విధంగా వార్డుల విభజన చేపట్టడం సరికాదని అభిప్రాయపడ్డారు. ఊరందూరు గ్రామాన్ని పట్టణంలో విలీనం చేయడం, ఇతర ప్రాంతాల ప్రజలను వేర్వేరు వార్డుల్లోకి చేర్చడం వంటి అంశాలపై అభ్యంతరాలను అధికారుల దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. తమ అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోకపోతే న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని స్పష్టం చేశారు.

గతంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో ఊరందూరు గ్రామాన్ని పట్టణంలో విలీనం చేయాలనే ప్రతిపాదన వచ్చినప్పుడు ప్రస్తుత ఎమ్మెల్యే అభ్యంతరం వ్యక్తం చేశారని ఆయన గుర్తుచేశారు. ఇప్పుడు అదే గ్రామాన్ని పట్టణంలో విలీనం చేయడంపై ప్రస్తుత పాలకులు తమ వైఖరిని స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు.

2029లో తాను ఎమ్మెల్యేగా గెలిచిన 90 రోజుల్లో ఊరందూరును శ్రీకాళహస్తి పట్టణం నుంచి వేరు చేసి మండల పరిధిలోకి తీసుకువచ్చేందుకు చర్యలు చేపడతానని హామీ ఇచ్చారు. వార్డుల విభజనలో ప్రజాభిప్రాయానికి ప్రాధాన్యత ఇవ్వాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

**ప్రభుత్వ ఆసుపత్రి వ్యవహారంపై సమాధానం చెప్పాలి**

శ్రీకాళహస్తి ప్రభుత్వ ఆసుపత్రిలో చోటుచేసుకున్నట్లు వెలుగులోకి వచ్చిన అవకతవకల వ్యవహారంపై మాజీ ఎమ్మెల్యే పలు ప్రశ్నలు సంధించారు. ఆసుపత్రిలో ఒక మహిళ చేసిన తప్పిదానికి సంబంధించి ఆమెను వైఎస్సార్‌సీపీకి చెందిన వ్యక్తిగా పేర్కొంటూ పార్టీకి ఆపాదించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.

ప్రభుత్వ ఆసుపత్రిని ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు దత్తత తీసుకున్నారని చెబుతున్న నేపథ్యంలో, తరచూ తనిఖీలు నిర్వహిస్తున్నప్పటికీ ఇలాంటి ఘటనలు ఎలా చోటుచేసుకున్నాయని ప్రశ్నించారు. ఆసుపత్రి వ్యవహారంలో ఇప్పటివరకు రూ.20 లక్షలు రికవరీ చేసినట్లు చెబుతున్నారని, ఆ మొత్తాన్ని ఏ ఖాతా నుంచి వసూలు చేశారు? బాధ్యులపై ఎలాంటి చర్యలు తీసుకున్నారు? అనే అంశాలను అధికారులు స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు.

ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను ప్రజలకు వెల్లడించాలని ఆయన కోరారు.

**ఓటమి ఎన్నో పాఠాలు నేర్పింది**

తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో దేవుడి దయతో ప్రజలకు మంచి చేయడానికి కృషి చేశానని బియ్యపు మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. గతంలో చేసిన సేవలే భవిష్యత్తులో తనకు ప్రజల మద్దతును తీసుకొస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

ఎన్నికల్లో ఓటమి తర్వాత ఎన్నో విషయాలు నేర్చుకున్నానని, తాము మంచిగా ఉండటమే కాకుండా తమ చుట్టూ నిజాయితీగా పనిచేసే వ్యక్తులు ఉండటం కూడా ముఖ్యమని తెలుసుకున్నానన్నారు. గతంలో తనతో కలిసి పనిచేసిన వారిలో కొందరు వ్యక్తిగత ప్రయోజనాలు పొందిన తర్వాత దూరమయ్యారని వ్యాఖ్యానించారు.

అయితే, ఎలాంటి వ్యక్తిగత ప్రయోజనాలు ఆశించకుండా పార్టీ కోసం నీతి, నిజాయితీతో పనిచేస్తున్న కార్యకర్తలకు క్షమాపణలు తెలియజేస్తున్నానని అన్నారు. రానున్న 2029 ఎన్నికల్లో పార్టీ కోసం నిబద్ధతతో పనిచేసే కార్యకర్తలు, వారి కుటుంబాలకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు.

**బెదిరింపులకు భయపడొద్దు.. కార్యకర్తలకు అండగా ఉంటా**

తెలుగుదేశం పార్టీ నాయకులు అక్రమాలకు పాల్పడుతున్నారంటూ ఆయన విమర్శలు చేశారు. అధికార కూటమి నుంచి ఎలాంటి బెదిరింపులు, వేధింపులు ఎదురైనా కార్యకర్తలు భయపడాల్సిన అవసరం లేదని, వారికి ఏ చిన్న కష్టం వచ్చినా తాను ముందుండి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.

వైఎస్సార్‌సీపీ క్షేత్రస్థాయి పునాదులు బలంగా ఉన్నాయని, ప్రజల్లో పార్టీకి ఆదరణ ఉందని పేర్కొన్నారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో ప్రతి వార్డులోనూ ప్రజాదరణ, సేవాభావం, అంకితభావం ఉన్న నాయకులను అభ్యర్థులుగా ఎంపిక చేస్తామని తెలిపారు. పోటీలో నిలిచే అభ్యర్థులకు పార్టీ తరఫున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు.

**సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి**

వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపైనా ఉందని బియ్యపు మధుసూదన్ రెడ్డి అన్నారు. ప్రతి ఇంటితో పార్టీ నాయకులు, కార్యకర్తలు నిరంతరం సంబంధాలు కొనసాగించాలని సూచించారు.

రానున్న మున్సిపల్ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా సమష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. అలాగే 2029 సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని తిరిగి ముఖ్యమంత్రిని చేయడానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు.

ప్రజలు తమతో ఉన్నారని, రానున్న మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధిస్తామనే నమ్మకం ఉందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

**భారీగా పాల్గొన్న పార్టీ నాయకులు, కార్యకర్తలు**

ఈ సమావేశంలో అంజూరు తారక శ్రీనివాసులు, గుమ్మడి బాలకృష్ణయ్య, ఉన్నం వాసుదేవనాయుడు, బత్తిరెడ్డి, చెవిరెడ్డి మధుసూదన్ రెడ్డి, రత్నం రెడ్డి, బుజ్జి మేస్త్రి, కొత్తపాటి శ్రీనివాస్ రెడ్డి, షేక్ సిరాజ్ భాషా, ఉత్తరాజీ శరవణ కుమార్, కంట ఉదయ్ కుమార్, పఠాన్ ఫరీద్, గోర, శ్రీవారి సురేష్, మున్నా రాయల్, జయ శ్యామ్ రాయల్, ఆర్కార్డు ముత్తు, వడ్ల తంగెల్ బాలాజీ ప్రసాద్ రెడ్డి, పసల కృష్ణయ్య, కొల్లూరు హరినాయుడు, పులి రామచంద్ర, ఫజల్, జూమ్లేష, మహబూబ్ భాష, శివకుమార్ యాదవ్, ప్రసాద్ మేస్త్రి, కంచి గురవయ్య, డాక్టర్ శంకర్, రామచంద్ర రెడ్డి, లీల, పెరుమాళ్ చౌదరి, మధు రెడ్డి, లక్ష్మీపతి, మునికృష్ణారెడ్డి, సెన్నీరు కుప్పం శేఖర్, వళ్ళం గోపి, అంజూరు వెంకటేష్ బాబు, ఆర్కార్డ్ శంకర్, యనదయ్య, యుగంధర్ రెడ్డి, కొట్టే శరవణ, పాలమంగళం రవి, ఆరిఫ్, పసల సురేష్, సీఆర్‌టీ ప్రసాద్, అప్పిని సుధాకర్, సందీప్, జిలాని, అబ్బ, షబ్బీర్, షరీఫ్, ఆశా కిరణ్, అస్లాం, యోగ, బలిశెట్టి శేఖర్, పసల సుమతి, సాగర్ బి, షర్మిల ఠాగూర్, సునీత సింగ్, కళ్యాణి, భారతమ్మ, దేవి, లక్ష్మి, లత, మాలతి తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎస్‌ఐఆర్ పేరుతో కోట్లాది ఓట్ల తొలగింపు..

## కేంద్ర ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలి

**ఎన్ పవర్, అక్టోబర్ 10:**

ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) పేరుతో దేశవ్యాప్తంగా సుమారు 13 కోట్ల మంది ఓటర్లను తొలగించారని అందుకు బాధ్యుడైన కేంద్ర ఎన్నికల అధికారి జ్ఞానేశ్వర్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలని కోరుతూ సిపిఐ కాంగ్రెస్. ప్రజా సంఘాల ఆధ్వర్యంలో స్థానిక సంజీవ నగర్ సెంటర్ నందు పొట్టి శ్రీరాములు విగ్రహం ఎదుట నిరసన తెలుపుతూ జ్ఞానేశ్వర్ చిత్రపటాలను దగ్ధం చేస్తుండగా పోలీస్ యంత్రాంగం అడ్డుకోవడం జరిగిందని అయినా పట్టు విడవకుండా జ్ఞానేష్ కుమార్ బ్యానర్ దగ్ధం చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.బాబా ఫక్రుద్దీన్.సిపిఐ పట్టణ కార్యదర్శి కే.ప్రసాద్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు. చింతలయ్య. సిపిఐ పట్టణ సహాయ కార్యదర్సులు. భూమిని శ్రీనివాసులు. లక్ష్మీదేవి ఏఐటీయూసీ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు డి. శ్రీనివాసులు. ఏ ధనుంజయుడు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ జి హరినాథ్. పాల్గొన్నారు.



**ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,**

దేశంలో అధికారం కోసం బిజెపి ప్రభుత్వం తన ప్రజా సంఘాల మాదిరిగా ఎన్నికల మోర్చాగా ఎన్ని గల కమిషన్ను నియమించుకొని అన్ని రాష్ట్రాలలో అధికారం కోసం లక్షలాది ఓట్లను తొలగించడంతోపాటు దేశంలో 13 కోట్ల ఓట్లను తొలగించి రక్తపాతం లేకుండా మారణకాండ సృష్టిస్తున్న ఎన్నికల అధికారి జ్ఞానేష్ కుమార్ ను నియమించుకొని పాలిస్తున్న పాలకులకు జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయమని ఢిల్లీలో చేస్తున్న ఇండియా కూటమికి. సి జె పి యువనాయకత్వానికి అడ్డుకట్ట వేసే విధంగా పోలీస్ యంత్రాంగాన్ని దించడం 57 మెట్రో స్టేషన్లను రద్దు చేయడం ప్రజాస్వామ్యాన్ని ఖుని చేయడమేనని విమర్శించారు.

ఆంధ్రప్రదేశ్ లో సుమారు 50 వేల మంది ఓటర్ల పేర్లను ఏకపక్షంగా తొలగించారని ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కును తొలగించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని ఎస్ఐఆర్ పేరుతో భారీ సంఖ్యలో ఓట్లను తొలగించి, అర్హులైన పౌరులకు ఓటు హక్కు కల్పించకుండా ఎన్నికలు నిర్వహించి విజయం సాధించామని చెప్పుకోవడం ప్రజలను వంచించడమేనని . ఓటు హక్కుపై ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవడం భారత రాజ్యాంగం, ప్రజాస్వామ్య వ్యవస్థపై దాడి చేయడమేనని ఈ పరిస్థితులకు బాధ్యత వహిస్తూ కేంద్ర ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేశ్ కుమార్ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం జ్ఞానేశ్ కుమార్ ఫొటోలను దహనం చేసి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ, ఏఐటీయూసీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాబు పవన్ విజయ్ ఒకే ఫ్రేమ్...ఏపీకి తమిళ సీఎం !



**విజయవాడ, అక్టోబరు 11 : పెన్ పవర్:** తమిళనాడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తరువాత విజయ్ తొలిసారి ఏపీకి అధికార పర్యటనకు వస్తున్నారు. ఆయన ఈ నెల 13న విజయవాడ టూర్ ఫిక్స్ అయిందని అంటున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన ఏపీ సీఎం చంద్రబాబు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లతో భేటీ అవుతారు అని తెలుస్తోంది. ముఖ్యంగా తెలుగు గంగ ఒప్పందం గురించి ఆయన కూటమి ప్రభుత్వంలో చర్చిస్తారు అని అంటున్నారు. అలాగే కృష్ణా జలాల వాటా గురించి చర్చ కూడా ఈ భేటీలో జరగనుంది అని అంటున్నారు.

**జల వివాదాలే అజెండా :**

ఏపీకి తమిళనాడుకు మధ్య నెలకొన్న జల వివాదాలను పరిష్కరించుకునే నిమిత్తం విజయ్ ఏపీకి వస్తున్నారు అని అంటున్నారు. తెలుగు గంగ ప్రాజెక్ట్ ద్వారా తమిళనాడుకు నీటిని సరఫరా చేసే ఒప్పందం గతంలో కుదిరింది. ఈ ఒప్పందం ప్రకారం ఏపీ నుంచి ప్రతీ ఏడాది 12 టీఎంసీల క్రిష్ణా జలాల నీటిని తమిళనాడుకు అందించాల్సి ఉంది. అయితే ఆ ఒప్పందం సక్రమంగా అమలు కావడం లేదన్నది తమిళనాడు అభ్యంతరంగా ఉంది. ఈ ఏడాది చూస్తే అక్టోబర్ 9 నాటికి కేవలం 2.251 టీఎంసీల నీరు మాత్రమే అందిందని చెబుతున్నారు. ఇంకా 9.749 టీఎంసీల నీరు తమిళనాడుకు సరఫరా కావాల్సి ఉంది. దాంతో తమకు ఒప్పందం మేరకు రావాల్సిన పూర్తి వాటా 12 టీఎంసీల నీటి కోసం తమిళ సీఎం విజయ్ ఏపీ సీఎం చంద్రబాబుతో చర్చిస్తారు అని అంటున్నారు.

**డ్యాముల నిర్మాణం మీద :**

అంతే కాకుండా ఏపీ నుంచి తమిళనాడులోకి ప్రవహించే నదుల మీద ఏపీ ప్రభుత్వం డ్యాముల నిర్మాణం చేసేందుకు సిద్ధపడుతోంది అన్న దానిమీద కూడా తమిళనాడు ప్రభుత్వం అభ్యంతరం తెలియచేస్తోంది. ఈ విషయం మీద ముఖా ముఖీ చర్చల ద్వారా ఏపీ ప్రభుత్వంతో ఒక పరిష్కారం కనుగొనాలని విజయ్ చూస్తున్నారు అని అంటున్నారు. ఇక ఏపీ సీఎం చంద్రబాబు తరచూ ఒక మాట అంటున్నారు. కేంద్రం వద్ద కూడా ప్రతిపాదిస్తున్నారు. అదే నదుల అనుసంధానం. గోదావరి కావేరి సహా దక్షిణాది నదులు అన్నీ కూడా ఏకీకృతం చేస్తే కనుక దక్షిణాదిన అతి పెద్ద వాటర్ గ్రిడ్ ఏర్పడుతుందని శాశ్వతంగా అన్ని రాష్ట్రాలకు నీటి కొరత తీరుతుందని కూడా బాబు చెబుతున్నారు. దీని మీద కూడా విజయ్ ఏపీ సీఎం చంద్రబాబుతో చర్చిస్తారు అని అంటున్నారు. ఏపీ తమిళనాడు ముఖ్యమంత్రుల మధ్య ఉన్నత స్థాయి సమావేశం జరుగుతుందని ఈ సందర్భంగా అనేక అంతర రాష్ట్ర సమస్యలకు పరిష్కారం లభిస్తుంది అని భావిస్తున్నారు. అంతే కాదు రెండు రాష్ట్రాల మధ్య సానుకూల వైఖరితో పాటు మంచి సంబంధాలు నెలకొనేందుకు ఆస్కారం ఉంటుందని అంటున్నారు.

**పవన్ తో తొలిసారి :**

ఇదిలా ఉంటే ఏపీకి వస్తున్న విజయ్ ఉప ముఖ్యమంత్రి పవన్ తో తొలి భేటీ వేస్తారు అని అంటున్నారు. చంద్రబాబు ఈ మధ్య దక్షిణాది రాష్ట్రాల సమావేశం చెన్నైలో జరిగినపుడు వెళ్ళారు. అక్కడ అలా విజయ్ ని ఆయన కలుసుకున్నారు. పవన్ తో విజయ్ భేటీ అయితే జరగలేదు. దాంతో ఈసారి ఈ ఇద్దరూ కలసి ఒకే ఫ్రేమ్ లో కనిపిస్తారు అని అంటున్నారు. ఈ ఇద్దరికీ ఒక పోలిక ఉంది. సినీ రంగం నుంచి రాజకీయాల్లోకి వచ్చి ఒకరు ముఖ్యమంత్రిగా మరొకరు ఉప ముఖ్యమంత్రిగా పనిచేస్తున్నారు. దాంతో ఈ నెల 13న విజయ్ జరిపే అధికారిక పర్యటన మీద అందరి కళ్లూ ఉన్నాయి.

# జగన్ కు ఈడీ షాక్.. అక్రమాస్తుల కేసులో అనూహ్య నిర్ణయం, రాజకీయం మారుతున్న సంకేతమా?



**విజయవాడ, అక్టోబరు 11 : పెన్ పవర్:** ఏపీ మాజీ సీఎం, వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహనరెడ్డికి ఎన్ఫోర్సుమెంటు డైరెక్టరేట్ (ఈడీ) షాక్ ఇచ్చింది. జగన్ పై నమోదైన అక్రమాస్తుల కేసులను రోజువారిగా విచారించాలని కోరుతూ తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. పదేళ్లుగా విచారణకు నోచుకోవడం లేదని కోర్టు దృష్టికి తీసుకువెళ్లింది. జగన్ తోపాటు నిందితులు అంతా వ్యక్తిగతంగా కోర్టుకు హాజరయ్యేలా ఆదేశించాలని ఈడీ తన పిటిషన్ లో పేర్కొందని చెబుతున్నారు. సీబీఐ కోర్టులో 9 పిటిషన్లు పదేళ్లుగా పెండింగులో ఉన్నాయని ఈడీ తన పిటిషన్ లో పేర్కొంది. సీబీఐ కోర్టులో డిశ్చార్జి పిటిషన్లు తేలకపోవడంతో విచారణ ముందుకు కదలడం లేదని తెలిపింది. ఆర్థిక నేరాలు దేశ ఆర్థిక ఆరోగ్యానికి హానికరమని ఈడీ పేర్కొంది.

**అనూహ్య నిర్ణయం**

పదేళ్లుగా విచారణకు నోచుకోని కేసుల విషయంలో ఈడీ దాఖలు చేసిన పిటిషన్ తీవ్ర చర్చనీయాంశం అవుతోంది. సాధారణ న్యాయ ప్రక్రియలో భాగంగానే ఈడీ ఈ నిర్ణయం తీసుకుందా? లేక ఏమైనా రాజకీయ ప్రోద్బలం ఉందా? అన్న చర్చ జరుగుతోంది. ఉమ్మడి రాష్ట్రంలో వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో జగన్ అనుచిత లేదా అయాచిత లబ్ధి పొందారని సీబీఐ, ఈడీ కేసులు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఈ కేసుల్లో జగన్ రెడ్డి జైలులో రిమాండ్ ఖైదీగా ఉంటూ బెయిలుపై బయటకు వచ్చారు. ఆ తర్వాత ఏపీ ముఖ్యమంత్రిగా పనిచేశారు. జగన్ సీఎం అయిన తర్వాత ఆయనపై నమోదైన కేసుల విచారణ అటకెక్కిందని రాజకీయ ప్రత్యర్థులు ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈడీ అనూహ్యంగా పెండింగ్ కేసుల విచారణ వేగవంతం చేయాలని కోర్టుకు వెళ్లడం హాట్ టాపిక్ అవుతోంది.

**బీజేపీ ఆలోచన మారిందా?**

జగన్ రెడ్డికి వ్యతిరేకంగా ఈడీ తీసుకున్న నిర్ణయం రాజకీయంగా ఆసక్తి రేపుతోంది. ఈ నిర్ణయం రాజకీయాల్లో మార్పు,చేర్పులకు సంకేతమా? అన్న అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు. ఏపీలో కూటమి ప్రభుత్వం బలంగా ఉండటం, కూటమిలో కీలక భాగస్వామ్య పక్షాలు అయిన టీడీపీ, జనసేన అధినేతలు మాజీసీఎం అక్రమాస్తుల కేసుల విషయంలో సీరియస్ గా ఉండటం వల్లే ఈడీ తాజా నిర్ణయం తీసుకుని ఉంటుందని భావిస్తున్నారు. జగన్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో కేంద్ర ప్రభుత్వానికి అన్ని విధాలుగా సహకరించేవారని, జగన్ రెడ్డితో ఉన్న రాజకీయ అవసరాలను దృష్టిలో పెట్టుకుని కేంద్రం కూడా అప్పట్లో ఆయనపై నమోదైన కేసులను తొక్కిపెట్టిందని విమర్శలు వ్యక్తమయ్యాయి. అయితే ఇప్పుడు రాజకీయం మారడం, జగన్ ఇండి కూటమి వైపు చూస్తున్నారనే ప్రచారం నేపథ్యంలో తాజా నిర్ణయం హీట్ పుట్టిస్తోందని అంటున్నారు.

**వరుసగా ఈడీ అటాక్**

విపక్షం వైసీపీ లక్ష్యంగా ఇటీవల చోటుచేసుకున్న ఈడీ దాడులు, అరెస్టులే హాట్ టాపిక్ అవుతున్నాయి. ఇలాంటి సమయంలో ఏకంగా వైసీపీ అధినేత జగన్ రెడ్డికి వ్యతిరేకంగా ఈడీ పిటిషన్ దాఖలు చేయడం రాజకీయాన్ని మరింత వేడెక్కిస్తోందని అంటున్నారు. మద్యం కుంభకోణంతోపాటు మద్యం రవాణాలోనూ కుంభకోణం జరిగిందని, విదేశాలకు నిధులు మళ్లించారని వైసీపీ నేతలు రాజ్ కేసిరెడ్డి, కారుమూరి నాగేశ్వరరావు, కారుమూరి సునీల్ ను ఈడీ అరెస్టు చేసింది. అదే సమయంలో అప్పటి వైసీపీ ప్రభుత్వంలో పనిచేసిన అధికారులను అరెస్టు చేసి జైలుకు పంపింది. అంతేకాకుండా మాజీ మంత్రి అంబటి రాంబాబుకు నోటీసులు జారీ చేసింది. గతంలో ఎన్నడూ లేనట్లు ఏపీకి చెందిన కేసులపై ఈడీ దూకుడు పెంచడమే అనేక అనుమానాలకు తావిస్తోందని అంటున్నారు. ఈ పరిస్థితిని మరింతగా వేడెక్కించేలా తాజాగా జగన్ రెడ్డి కేసుల విషయంలో ఈడీ హైకోర్టుకు వెళ్లడం చర్చకు తావిస్తోంది.

# ఏమయ్యా బాలరాజు.. నీవల్ల జనసేనకు ఏం ప్రయోజనం?



**విజయవాడ, అక్టోబరు 11 : పెన్ పవర్:** “ఏమిరా బాలరాజు... ఏమిరా నీవల్ల దేశానికి ఉపయోగం?” ఇది ఓ తెలుగు సినిమాలో పాపులర్ డైలాగ్. కానీ, ఇప్పుడు ఇదే డైలాగ్ ను కాస్త మార్చి రాసుకోవాల్సివస్తోంది. అవును, పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు వైఖరితో జనసేన పార్టీ తీవ్రంగా మదనపడుతోంది. ఎన్నికైన తొలి నెల నుంచే ఎమ్మెల్యేపై తీవ్రమైన అవినీతి ఆరోపణలు వస్తున్నాయని అంటున్నారు. తాజాగా ఆయన వ్యవహారశైలిపై మరోసారి ఫిర్యాదులు వెల్లువెత్తడంతో జనసేన అధిష్టానం సీరియస్ అయిందని చెబుతున్నారు. అంతేకాకుండా ఎమ్మెల్యేపై వచ్చిన ఫిర్యాదుల పరిశీలనకు పార్టీ పరంగా హైలెవెల్ కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు జనసేన పార్టీ ఓ ప్రకటనలో తెలిసింది.

పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు వ్యవహారశైలి తొలి నుంచి వివాదాస్పదంగానే ఉందని జనసేన నేతలు ఆరోపిస్తున్నారు. ఆయన కారణంగా నియోజకవర్గంలో పార్టీ రెండుగా చీలిపోయిందనే టాక్ వినిపిస్తోంది. నియోజకవర్గంలో ఆయన కుటుంబ సభ్యుల పెత్తనం, గతంలో ఈ ఆరోపణలపై పార్టీ అధిష్టానం వివరణ తీసుకున్నా ఆయన వైఖరిలో మార్పు రాలేదని చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యేపై విచారణకు ఆదేశించినట్లు చెబుతున్నారు.

**పవన్ సీరియస్**

నీతి, నిజాయితీతో పార్టీని నడపాలని భావిస్తున్న జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కు సొంత పార్టీ ఎమ్మెల్యేలపై వస్తున్న ఫిర్యాదులు తలనొప్పిగా మారుతున్నాయని అంటున్నారు. పద్ధతిగా నడుచుకోవాలని, ప్రజలకు అందుబాటులో ఉండాలని పదేపదే చెబుతున్నా, పార్టీ ఎమ్మెల్యేలు మాట వినడం లేదని పవన్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారని చెబుతున్నారు. ఇక పోలవరం ఎమ్మెల్యే బాలరాజు వ్యవహార శైలిపై పవన్ పూర్తి అసంతృప్తితో ఉన్నట్లు చెబుతున్నారు. ఎమ్మెల్యేపై వస్తున్న ఆరోపణలు, క్యాడర్ ను విస్మరించడం, కుటుంబ వివాదాలు రచ్చకెక్కడాన్ని పవన తీవ్రంగా పరిగణిస్తున్నట్లు చెబుతున్నారు. ఈ వివాదాలపై పూర్తిస్థాయిలో విచారణ జరిపించేందుకు ఉన్నతస్థాయి కమిటీని నియమించారు. ఈ కమిటీ ఇచ్చే నివేదిక ఆధారంగా బాలరాజుపై చర్యలు ఉంటాయని అంటున్నారు.

**క్యాడర్ లో తీవ్ర అసంతృప్తి**

ఎమ్మెల్యే బాలరాజు వైఖరిపై జనసేన కార్యకర్తలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని పార్టీ కార్యాలయానికి ఫిర్యాదులు వెళ్లాయి. ఆయన విజయం కోసం పనిచేసిన కార్యకర్తలు, నాయకులను విస్మరించి కొత్తగా వచ్చిన వారికి పదవులు కట్టబెడుతున్నారని సీనియర్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని అంటున్నారు. పార్టీలో ప్రభుత్వ వ్యవహారాల్లో ఎమ్మెల్యే బంధువులపైనా పెద్ద ఎత్తున ఫిర్యాదులు అందుతున్నాయని చెబుతున్నారు. దీంతో నియోజకవర్గంలో ఎమ్మెల్యే అనుకూల వర్గం, వ్యతిరేక వర్గం అన్నవిధంగా పార్టీ చీలిపోయిందని అంటున్నారు. పోలవరం ఆర్అండ్ఆర్ ప్యాకేజి కింద గిరిజనేతులకు ప్రభుత్వం కేటాయించే భూముల్లో ఎమ్మెల్యే అనుచరులు పెద్ద ఎత్తున వసూళ్లకు పాల్పడినట్లు పత్రికల్లో కథనాలు రావడంపైనా పార్టీ సీరియస్ అయిందని అంటున్నారు. మొత్తంగా ఎమ్మెల్యేగా బాలరాజు గెలిచిన 28 నెలల్లో ఆయన వల్ల పార్టీకి ఎక్కువగా నష్టమే జరిగిందని అంటున్నారు. దీంతో ఎమ్మెల్యేపై కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది.

# బ్యాలెట్ తో ఎన్నికలు



**విజయవాడ, అక్టోబరు 11 : పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేతా కీలక ప్రకటన చేశారు. విజయవాడ వేదికగా పంచాయతీరాజ్, మున్సిపల్, రెవెన్యూ శాఖల ఉన్నతాధికారులతో నిర్వహించిన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో ఆయన ఎన్నికల రోడ్‌మ్యాప్‌ను స్పష్టం చేశారు. ఈ దఫా స్థానిక సమరాన్ని బ్యాలెట్ పేపర్ల ద్వారానే నిర్వహించనున్నట్లు పునేతా అధికారికంగా వెల్లడించారు. బ్యాలెట్ బాక్సుల లభ్యత, ముద్రణ, భద్రతా ఏర్పాట్లపై ఇప్పటికే క్షేత్రస్థాయి యంత్రాంగానికి స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేశామని, ఎన్నికల నిర్వహణకు కమిషన్ పూర్తిస్థాయిలో సన్నద్ధమవుతోందని స్పష్టం చేశారు. ఓటర్ల జాబితా రూపకల్పనపై ఎస్ఈసీ ప్రకటన చేశారు. 2026 ఫిబ్రవరి నాటికి సిద్ధమయిన తుది ఓటర్ల జాబితానే ఈ స్థానిక సంస్థల ఎన్నికలకు ప్రాతిపదికగా తీసుకోనున్నట్లు పునేతా ప్రకటించారు. అర్హులైన కొత్త ఓటర్లందరికీ ఓటు హక్కు కల్పించేలా, డూప్లికేట్ ఎంట్రీలు లేకుండా పకడ్బందీగా ఈ లిస్టులను రూపొందించాలని జిల్లా కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో వార్డులు, పంచాయతీల వారీగా ఓటర్ల జాబితాల పునర్విభజన ప్రక్రియను ఎటువంటి తప్పిదాలు లేకుండా త్వరితగతిన పూర్తి చేయాలని ఉన్నతాధికారులకు దిశానిర్దేశం చేశారు. ప్రస్తుతం స్థానిక ఎన్నికల రిజర్వేషన్లు, ఇతర అంశాలపై సుప్రీంకోర్టులో నడుస్తున్న న్యాయపరమైన ప్రక్రియను కమిషన్ నిశితంగా పరిశీలిస్తోందని ఎస్ఈసీ తెలిపారు. సుప్రీంకోర్టు నుంచి తుది తీర్పు , స్పష్టమైన ఆదేశాలు వెలువడిన వెంటనే ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటిస్తామని వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా శాంతిభద్రతల పరిరక్షణ, భద్రతా బలగాల మోహరింపును దృష్టిలో ఉంచుకుని స్థానిక పోరును ఏకకాలంలో కాకుండా విడతల వారీగా నిర్వహించేందుకు కార్యాచరణ సిద్ధం చేస్తున్నట్లు స్పష్టం చేశారు. పంచాయతీ, మండల, జిల్లా పరిషత్, మున్సిపల్ ఎన్నికల దశలను పక్కా ప్రణాళికతో చేపట్టేలా కసరత్తు చేస్తున్నామన్నారు. ఉన్నతాధికారుల సమీక్షలో ఎన్నికల ఏర్పాట్లు, నిధుల సమీకరణ, సిబ్బంది శిక్షణ వంటి అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. అధికార యంత్రాంగం నిష్పాక్షికంగా, పారదర్శకంగా వ్యవహరించాలని, ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినప్పటి నుంచి ప్రతి ప్రక్రియ చట్టబద్ధంగా సాగేలా గట్టి నిఘా ఉంచాలని పునేతా స్పష్టం చేశారు. న్యాయస్థానం వైపు నుంచి గ్రీన్ సిగ్నల్ రావడమే తరువాయి.. ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసేందుకు అన్ని శాఖలు సమన్వయంతో సిద్ధంగా ఉండాలని ఆదేశించడంతో వచ్చే రెండు, మూడు నెలలు స్థానిక ఎన్నికల హంగామా కనిపించనుంది.

# 9 ప్రామాణిక జోన్‌లుగా భూ వినియోగం

**తిరుపతి అక్టోబరు 11: పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్‌లోని పట్టణాలు, నగరాల్లో వ్యాపారాలు, నివాస గృహాలు, పారిశ్రామిక ప్రాజెక్టుల నిర్మాణాలకు సంబంధించిన అనుమతుల ప్రక్రియలో ప్రభుత్వం విప్లవాత్మక సంస్కరణలకు శ్రీకారం చుట్టింది. రాష్ట్రవ్యాప్తంగా ఏకీకృత నిబంధనలు తెస్తూ పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ కామన్ జోనింగ్ రెగ్యులేషన్స్–2026 ను అమల్లోకి తెచ్చింది. ఇప్పటివరకు అమల్లో ఉన్న సంక్లిష్టమైన విభిన్న జోనింగ్ నిబంధనలను రద్దు చేసి, ఆధునిక అవసరాలకు తగినట్లుగా కేవలం 9 ప్రామాణిక జోన్‌లుగా భూ వినియోగాన్ని క్రమబద్ధీకరించారు. ఈ నూతన విధానంలో అత్యంత కీలకమైన అంశం నెగిటివ్ లిస్ట్ విధానాన్ని ప్రవేశపెట్టడం. గతంలో ఒక నిర్దిష్ట భూమిలో ఏ నిర్మాణానికి అనుమతి ఉందో తెలుసుకోవడానికి పౌరులు, డెవలపర్లు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వచ్చేది. కానీ ఇప్పుడు నెగిటివ్ లిస్ట్ ద్వారా సదరు జోన్‌లో ఖచ్చితం ప్రోహిబిటెడ్ కార్యకలాపాలు మినహా, మిగిలిన అనుకూల ప్రాజెక్టులన్నింటికీ ఆటోమేటిక్‌గా అనుమతులు లభించే వీలుంది. ఈ పారదర్శక విధానం వల్ల అధికారులు నిబంధనల పేరుతో చేసే అనవసర ఆటంకాలకు, అవినీతికి శాశ్వత చెక్ పడనుంది. ఈ కొత్త జోనింగ్ మార్గదర్శకాలకు అనుగుణంగానే ఇటీవలే సమగ్రంగా సవరించిన ‘ఏపీ బిల్డింగ్ రూల్స్’ను కూడా ప్రభుత్వం అమల్లోకి తెచ్చింది. 24 మీటర్లు , అంతకంటే ఎక్కువ ఎత్తు ఉన్న భవనాలను ‘హైరైజ్’ భవనాలుగా పరిగణిస్తూ, వాటికి అవసరమైన ఫైర్, పర్యావరణ అనుమతులను డిజిటల్ ప్లాట్‌ఫామ్ ద్వారా ఒకే గొడుగు కిందకు తెచ్చారు. అంతేకాకుండా, పెద్ద నివాస, వాణిజ్య కాంప్లెక్స్‌లలో ఎలక్ట్రిక్ వాహనాల ఛార్జింగ్ స్టేషన్లు, 50 మంది కంటే ఎక్కువ ఉద్యోగులున్న ఆఫీసుల్లో పిల్లల సంరక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయడాన్ని నిబంధనల్లో భాగం చేశారు. ఈ జోనింగ్ సంస్కరణల వల్ల గృహ నిర్మాణాలు, రియల్ ఎస్టేట్ రంగానికి కొత్త ఊపిరి అందడమే కాకుండా, విదేశీ, స్వదేశీ పెట్టుబడిదారులకు ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ మరింత మెరుగవుతుంది. సుదీర్ఘకాలంగా మాస్టర్ ప్లాన్లు, భూ వినియోగ మార్పిడుల వివాదాల్లో చిక్కుకున్న భూములకు స్పష్టత రావడంతో రాష్ట్రవ్యాప్తంగా స్థిరాస్తి వ్యాపారం, మౌలిక వసతుల కల్పన వేగవంతం కానున్నాయి

# అరకుకు చిన్న శ్రీను...కుమార్తెకు టికెట్ ?

**విజయవాడ, అక్టోబరు 11 : పెన్ పవర్:** కాంగ్రెస్ వైసీపీలలో దశాబ్దాల పాటు పనిచేసి ఆల్ ఆఫ్ సడెన్ గా టీడీపీలోకి వెళ్ళిన సీనియర్ నాయకుడు, విజయనగరం జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ చిన్న శ్రీనుకు టీడీపీ అధినాయకత్వం కీలక పదవిని ఇచ్చింది. ఆయనను అరకు పార్లమెంట్ టీడీపీ పరిశీలకుడిగా నియమించింది. స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో ఆయన పార్టీని అక్కడ పటిష్టం చేయడం నాయకత్వాన్ని కో ఆర్డినేట్ చేసుకుంటూ విజయం దిశగా నడిపించడం కోసం ఈ బాధ్యతలు అప్పగించారు అని అంటున్నారు. అరకు పార్లమెంట్ పరిధిలో పాడేరు, అరకు, సాలూరు, పార్వతీపురం, కురుపాం, పాలకొండ, రంపచోడవరం అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. ఇందులో చాలా వరకూ ఉమ్మడి విజయనగరం జిల్లా పరిధిలో ఉండడంతో చిన్న శ్రీను రాజకీయ అనుభవం దృష్ట్యా ఈ బాధ్యతలు అప్పగించారు అని అంటున్నారు.

**హర్షం వ్యక్తం అయినా :**

ఇదిలా ఉంటే చిన్న శ్రీనుకు టీడీపీలో చేరిన నెల రోజులకే ఒక పార్లమెంట్ నియోజకవర్గంలో పరిశీలకుడి బాధ్యత అంటే కీలకమే కాదు గౌరవంగా అనుచరులు భావిస్తున్నారు. టీడీపీలో తమ నాయకుడికి తగిన గుర్తింపు దక్కిందని వారు అంటున్నారు. అయితే విజయనగరం జిల్లా టీడీపీ అధ్యక్షుడిగా చిన్న శ్రీనుని నియమిస్తారు అని అంతా భావించారు. కానీ ప్రస్తుతం స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతున్నాయి. ఈ దశలో నాయకత్వం మార్పు అన్నది చేయకుండా తగిన సమయంలోనే నిర్ణయాలు తీసుకుంటారు అని అంటున్నారు. అదే విధంగా చిన్న శ్రీను సేవలను పార్టీ ఉపయోగించుకుంటుంది అనడానికి నిదర్శనంగా ఆయనకు దక్కిన పదవి అని గుర్తు చేస్తున్నారు. అయితే చిన్న శ్రీను వరకూ బాగానే ఉన్నా విజయనగరం జిల్లాలో పార్టీలో ఆయన ప్రభావం ఎంత ఆయన వెంట వచ్చిన అనుచరులకు ఏ విధంగా అకామిడేషన్ కల్పిస్తారు, అన్నింటికీ మించి ఆయన వారసురాలు అయిన కుమార్తెకి టికెట్ దక్కుతుందా లేదా అన్న చర్చ అయితే సాగుతోంది.

**రెండు చోట్ల పోటీ :**

ఇక విజయనగరం కార్పొరేషన్ మేయర్ పదవి కోసం జనసేన గట్టిగా ప్రయత్నం చేస్తోంది. పొత్తులో భాగంగా కేటాయిస్తారు అని ముమ్మరంగా ప్రచారం సాగుతోంది. మరో వైపు చూస్తే మేయర్ జనసేనకు పోతే టీడీపీకి జిల్లా పరిషత్ పీఠం ఉంటుందని అంటున్నారు. ఈ పీఠం కోసం కూడా పలువురు గట్టిగానే ప్రయత్నాలు చేస్తున్నారు. దాంతో ఎవరికి ఈ అభ్యర్థిత్వం దక్కుతుందన్నది చర్చగా ఉంది. మాజీ మంత్రి కిమిడి కళా వెంకట్రావు తన వారసుడి కోసం ఈ పదవి మీద ఫోకస్ పెట్టారు అని అంటున్నారు. అలాగే పలువురు సీనియర్ నేతల దృష్టి కూడా ఉంది. మరి చిన్న శ్రీను కుమార్తె సిరి సహస్ర కూడా ఈ పదవి కోసం ప్రయత్నం చేస్తున్నారు అని అంటున్నారు. మరి ఆమెకు టికెట్ ఇస్తారా లేదా అన్నదే ఇపుడు హాట్ టాపిక్ గా ఉంది.

**సముచిత స్థానం :**

అయితే స్థానిక సంస్థల ఎన్నికలు టీడీపీకి చాలా ముఖ్యం. కూటమి నూరు శాతం స్ట్రైక్ రేటు తో సక్సెస్ కొట్టాలని చూస్తోంది. అసంతృప్తులకు తావు లేకుండా మూడు పార్టీలు ముందుకు సాగాలని అనుకుంటున్నాయి. దాంతో మొదటి నుంచి పార్టీలో ఉన్న వారికి ప్రాధాన్యత ఇస్తారని అంటున్నారు. ఇక టీడీపీలో చేరిన చిన్న శ్రీను బృందానికి కూడా సముచిత స్థానం ఉంటుందని అంటున్నారు. అందుకే చిన్న శ్రీనుకు పదవి ఇచ్చారని చెబుతున్నారు. దాంతో ఆయన కుమార్తె పోటీ చేస్తారా లేదా అన్నది అయితే చర్చగా ఉన్నా కొద్ది రోజులలో జవాబు వస్తుందని అంటున్నారు.

# ఆ ఓటమిని ఇంకా మర్చిపోలేదు.. 2023 వరల్డ్ కప్ ఫైనల్‌పై రోహిత్ శర్మ కీలక వ్యాఖ్యలు



భారత క్రికెట్ చరిత్రలోనే అత్యంత నరకం చూపించిన క్షణాల్లో 2023 వన్డే ప్రపంచకప్ ఫైనల్ ఓటమి ఒకటి.. సొంతగడ్డపై వరుసగా 10 మ్యాచ్‌ల్లో ప్రత్యర్థులను ఓడించి ఫైనల్‌కు దూసుకెళ్లిన టీమిండియా.. అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియం వేదికగా ఆస్ట్రేలియా చేతిలో పరాజయం పాలై కోట్లాది మంది భారతీయుల కలలను భంగ్నం చేసుకుంది. ఆ ఘోర ఓటమిపై ఇండియన్ మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ తాజాగా తన మనసులోని ఆవేదనను, ఆ ఓటమి అందించిన గుణపాఠాన్ని షేర్ చేసుకున్నాడు. తన టీవీ షో ఫ్యామిలీ ఫుల్ హౌస్ విత్ రోహిత్ శర్మ లో మాట్లాడిన హిట్ మ్యాన్.. ఆనాటి చేదు జ్ఞాపకాలు, ఆ తర్వాత టీ20 ప్రపంచకప్ 2024 విజయం వెనుక ఉన్న అసలు సీక్రెట్‌ను బయటపెట్టాడు. రోహిత్ శర్మ మాట్లాడుతూ.. 2023 నవంబర్ 19న ఆస్ట్రేలియాతో జరిగిన ఫైనల్ ఓటమి తన సుదీర్ఘ అంతర్జాతీయ కెరీర్‌లోనే అత్యంత కష్టమైన దశ అని పేర్కొన్నాడు. 2007లో అంతర్జాతీయ క్రికెట్‌లో అడుగుపెట్టిన నాటి నుంచి ఇప్పటి వరకు 19 ఏళ్ల కాలంలో ఇలాంటి సమయాన్ని నేను ఎప్పుడూ చూడలేదు.. 2012 శ్రీలంక పర్యటనలో నేను ఘోరంగా విఫలమైనప్పుడు తీవ్రంగా ఫ్రస్టేట్ అయ్యాను.. కానీ అది నా వ్యక్తిగత లక్ష్యం, కానీ నవంబర్ 19న జరిగింది నా ఒక్కడి లక్ష్యం కాదు, ఒక దేశం మొత్తం ప్రపంచకప్ కల నెరవేరాలని ఎదురుచూసిందని అతడు భావోద్వేగానికి గురయ్యాడు. టోర్నీ అంతటా తాము ఆడిన తీరు చూస్తే ఎక్కడా ఓడిపోతామని అనుకోలేదని, కానీ క్రీడలు నేర్పే గొప్ప పాఠం ఇదేనని రోహిత్ వ్యాఖ్యానించాడు.

**నవంబర్ 19 ఓటమే 2024 టీ20 ప్రపంచకప్‌కు పునాది:**

ఆనాటి పరాజయం జట్టును కుంగదీసినప్పటికీ, ఆటగాళ్లలో సరికొత్త కసిని, ఆకలిని పెంచిందని రోహిత్ శర్మ వెల్లడించారు. ఒకవేళ నవంబర్ 19వ తేదీన మేము ఆ ఓటమిని చవిచూడకపోతే.. 2024 టీ20 ప్రపంచకప్ గెలవాలనే కసి, ఆకలి మాలో ఉండేవి కావు.. విజయం కంటే వైఫల్యాలే మనిషికి ఎక్కువ పాఠాలు నేర్పుతాయని తెలిపాడు. వెస్టిండీస్, అమెరికా వేదికలుగా జరిగిన 2024 టీ20 ప్రపంచకప్‌కు వెళ్లిన సమయంలో ఆటగాళ్లందరిలోనూ ఒక విభిన్నమైన ఎనర్జీ, ఎలాగైనా కప్ సాధించాలనే తపన కనిపించిందని గుర్తు చేసుకున్నారు.

**ప్రతి నవంబర్ 19కి.. ఒక జూన్ 29 ఉంటుంది:**

11 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణకు తెరదించుతూ, జూన్ 29వ తేదీన బార్బడోస్ వేదికగా సౌతాఫ్రికాను ఓడించి భారత్ టీ20 ప్రపంచకప్ ఛాంపియన్‌గా నిలిచింది. ఈ ప్రయాణాన్ని రోహిత్ శర్మ ఒక అద్భుతమైన కోట్‌తో ముగించారు. ప్రతి నవంబర్ 19కి పరిహారంగా కచ్చితంగా ఒక జూన్ 29 వస్తుందని (ఖీశీతీ వజవతీఎ చీశీజవఎఎవతీ 19, ్ప్రవతీవ ఱం ఖ జీబఅవ 29) వెల్లడించాడు. నవంబర్ 19 నాటి గాయం తీవ్రమైనదే అయినప్పటికీ.. మళ్లీ భారత్‌ను ప్రపంచ క్రికెట్ శిఖరాగ్రాన నిలబెట్టేందుకు ఆ ఓటమి ఒక బలమైన ఇంధనంగా పని చేసిందని రోహిత్ శర్మ తేల్చి చెప్పాడు.

# 'మళ్లీ భారత్‌కు ఆడకపోయినా నాకేం నష్టం లేదు'.. షమీ సంచలన వ్యాఖ్యలు!

టీమిండియాలో చోటుపై షమీ కీలక వ్యాఖ్యలు

భువనేశ్వర్ ఎంపికపై తనకు అభ్యంతరం లేదని వెల్లడి

ప్రస్తుతం రంజీ ట్రోఫీపైనే దృష్టి పెట్టానని వెల్లడి

బెంగాల్ తరఫున ఫిట్‌నెస్ నిరూపించుకున్నానని వ్యాఖ్య

అయినా రెండుమూడేళ్లుగా జాతీయ జట్టులో అవకాశం రావడం లేదని వ్యాఖ్య



టీమిండియాలో చోటు దక్కకపోవడంపై సీనియర్ పేసర్ మహమ్మద్ షమీ కీలక వ్యాఖ్యలు చేశాడు. భారత జట్టుకు మళ్లీ ఆడే అవకాశం రాకపోతే అది తనకు నష్టం కాదని స్పష్టం చేశాడు. దేశవాళీ క్రికెట్‌లో తన అత్యుత్తమ ప్రదర్శన ఇవ్వడంపైనే దృష్టి పెట్టినట్లు తెలిపాడు.న్యూజిలాండ్ పర్యటనకు భారత టీ20 జట్టును ప్రకటించిన సెలెక్టర్లు.. నాలుగేళ్ల తర్వాత భువనేశ్వర్ కుమార్‌కు అవకాశం ఇచ్చారు. అయితే షమీకి మాత్రం చోటు దక్కలేదు. 2023 వన్డే ప్రపంచకప్, 2025 ఛాంపియన్స్ ట్రోఫీలో కీలక పాత్ర పోషించిన షమీ.. చివరిసారిగా 2025 మార్చిలో భారత్ తరఫున ఆడాడు. గాయాల నుంచి కోలుకుని దేశవాళీ క్రికెట్‌లో రాణిస్తున్నా జాతీయ జట్టులోకి ఎంపిక కావడం లేదు.భువనేశ్వర్‌కు అవకాశం రావడంపై స్పందించిన షమీ.. అతడికి మంచి అవకాశం దక్కిందని చెప్పాడు. అయితే అతడి ఎంపికతో తనకు సంబంధం లేదన్నాడు. ఎక్కడ ఆడే అవకాశం వచ్చినా తన అత్యుత్తమ ప్రదర్శన ఇస్తానని తెలిపాడు. ప్రస్తుతం రంజీ ట్రోఫీ మ్యాచ్‌పైనే తన దృష్టి ఉందని చెప్పాడు. గత రెండుమూడేళ్లుగా బాగా ఆడుతున్నా.. బెంగాల్ తరఫున తన ఫిట్‌నెస్‌ను నిరూపించుకున్నా.. భారత జట్టులో చోటు దక్కడం లేదని పేర్కొన్నాడు.మరోవైపు, భారత మాజీ క్రికెటర్ వసీం జాఫర్ షమీకి మద్దతుగా నిలిచాడు. అతడిని టెస్టు, వన్డే జట్లలోకి తీసుకోవాలని సూచించాడు. ప్రపంచకప్ సమీపిస్తున్న వేళ షమీ లాంటి నాణ్యమైన బౌలర్‌ను పక్కనపెట్టడం సరికాదన్నాడు. బుమ్రా, షమీ, సిరాజ్ తన తొలి ఎంపికలని చెప్పాడు. టెస్టు జట్టులో షమీ పునరాగమనాన్ని చాలాకాలంగా ఎదురుచూస్తున్నానని తెలిపాడు. మరోసారి అతడికి అవకాశం దక్కకపోతే భారత జట్టులోకి తిరిగొచ్చే మార్గం మూసుకుపోవచ్చని అభిప్రాయపడ్డాడు.

# క్రికెట్ ఫ్యాన్స్‌కు పండగ.. భారత్‌లో జరగనున్న బిగ్ బాష్ లీగ్ మ్యాచ్ టికెట్లు వచ్చేశాయ్!



క్రికెట్ అభిమానులకు సరికొత్త అనుభూతిని పంచేందుకు ఆస్ట్రేలియాకు చెందిన ప్రతిష్ఠాత్మక 'బిగ్ బాష్ లీగ్' (బీబీఎల్) తొలిసారిగా భారత్‌లో అడుగుపెడుతోంది. బీబీఎల్ 16వ సీజన్ ఆరంభ మ్యాచ్‌కు చెన్నైలోని ప్రఖ్యాత ఎంఏ చిదంబరం స్టేడియం ఆతిథ్యం ఇవ్వనుంది. డిసెంబర్ 12న మెల్‌బోర్న్ రెనెగేడ్స్, పెర్త్ స్కార్చర్స్ జట్ల మధ్య జరగనున్న ఈ చారిత్రక మ్యాచ్‌కు సంబంధించిన టికెట్ల అమ్మకాలు ఇవాళ్టి నుంచి ప్రారంభమయ్యాయి.భారత్‌లోని అభిమానుల కోసం 'డిస్ట్రిక్ట్ బై జొమాటో' వెబ్‌సైట్‌లో తొలి విడత టికెట్లను అందుబాటులో ఉంచారు. రానున్న రోజుల్లో మరిన్ని టికెట్లను విడుదల చేయనున్నారు. ఆస్ట్రేలియా నుంచి వచ్చే అభిమానుల కోసం 'క్రికెట్ ఆస్ట్రేలియా ట్రావెల్ ఆఫీస్' (సీఏటీఓ) ప్రత్యేకంగా అంతర్జాతీయ ట్రావెల్ ప్యాకేజీలను కూడా ప్రకటించింది. ఇందులో మ్యాచ్ టికెట్లు, బీబీఎల్ మర్చండైజ్‌తో పాటు 4 లేదా 12 రోజుల పర్యటన వివరాలు ఉన్నాయి.గత మే నెలలో చెన్నై సూపర్ కింగ్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్ మధ్య జరిగిన ఐపీఎల్ 2026 మ్యాచ్ కోసం ఐదుగురు సభ్యుల క్రికెట్ ఆస్ట్రేలియా (సీఏ) ప్రతినిధి బృందం చెన్నైకి వచ్చింది. బీసీసీఐ అధ్యక్షుడు మిథున్ మన్హాస్‌తో కలిసి వారు మ్యాచ్‌ను వీక్షించారు. ఆ పర్యటన సందర్భంగా బీబీఎల్ ఆరంభ మ్యాచ్‌ను చెన్నైలో నిర్వహించాలని సీఏ ప్రతిపాదించగా, బీసీసీఐ అంగీకరించింది. కాగా, పెర్త్ స్కార్చర్స్ జట్టు బీబీఎల్ లో అత్యధికంగా ఆరుసార్లు టైటిల్ గెలిచి డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగుతోంది.ఈ చారిత్రక మ్యాచ్‌పై క్రికెట్ ఆస్ట్రేలియా బిగ్ బాష్ లీగ్స్ ఎగ్జిక్యూటివ్ జనరల్ మేనేజర్ అలిస్టర్ డాబ్సన్ మాట్లాడుతూ.. "కిక్కిరిసిన స్టేడియం మధ్య జరిగే మ్యాచే బీబీఎల్ కు అసలైన అందం. ఆ అనుభూతిని చెన్నై అభిమానులకు అందించబోతున్నాం. బ్యాటర్ల విధ్వంసం, మైదానంలో నాటకీయత, ప్రపంచ స్థాయి వినోదంతో అభిమానులకు ఇదొక ప్రత్యేకమైన అనుభవాన్ని ఇస్తుంది" అని అన్నారు.భారత్‌లో ఈ మ్యాచ్‌కు అద్భుతమైన డిమాండ్ ఉందని, డిసెంబర్ 12న స్టేడియం పూర్తిగా నిండిపోతుందని అంచనా వేస్తున్నట్లు డాబ్సన్ తెలిపారు. ఆస్ట్రేలియా అభిమానులు కూడా ఈ చారిత్రక క్షణంలో భాగం కావాలని, ఇదొక జీవితంలో ఒక్కసారే వచ్చే అవకాశమని ఆయన పిలుపునిచ్చారు. ఈ మ్యాచ్‌ను ఆస్ట్రేలియాలో సెవెన్ నెట్‌వర్క్, ఫాక్స్ క్రికెట్ ప్రసారం చేయనుండగా, భారత్‌లోని కోట్లాది మంది అభిమానుల కోసం జియోస్టార్ ప్రత్యక్ష ప్రసారం అందించనుంది.

# గ్లామర్ ప్రపంచంలో రాణిస్తున్న టాప్ -10 తెలుగమ్మాయిలు







గ్లామర్ రంగంలో తమకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుని వరుస చిత్రాలతో దూసుకుపోతున్న టాప్ తెలుగమ్మాయిలు తమ అద్భుతమైన ప్రతిభతో మైమరిపిస్తున్నారు. -బేబీ- చిత్రంతో భారీ విజయాన్ని అందుకుని ఒక్కసారిగా కుర్రకారు హృదయాలను కొల్లగొట్టిన వైష్ణవి చైతన్య.. తన సహజమైన నటనతో విమర్శకుల ప్రశంసలు అందుకున్నారు. ఇటీవల ఆనంద్ దేవరకొండ సరసన నటించిన -ఎపిక్- చిత్రంతో మరోసారి నటిగా మంచి మార్కులే వేయించుకుంది. అలాగే -జాతిరత్నాలు- చిత్రంతో ఓవర్ నైట్ స్టార్‌గా మారిన ఫరియా అబ్దుల్లా తన హైట్.. ఎనర్జిటిక్ డ్యాన్సులు.. కామెడీ టైమింగ్‌తో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకోగా.. తాజాగా -గాయపడ్డ సింహం- వంటి చిత్రాలతో విభిన్న పాత్రలు చేస్తూ ప్రేక్షకులను అలరిస్తున్నారు.గ్లామర్ రోల్స్ తో పాటు యాక్షన్ ప్యాక్డ్ పాత్రలతోనూ ఆకట్టుకుంటున్న డింపుల్ హయతి, -ఖిలాడి-, -సామాన్యుడు-వంటి చిత్రాలలో తన ప్రదర్శనతో ఆకట్టుకున్నారు. ఇటీవల కామెడీ ఎంటర్‌టైనర్‌గా వచ్చిన -భర్త మహాశయులకు విజ్ఞప్తి- చిత్రంతో తన నటనలో కొత్త కోణాన్ని పరిచయం చేశారు. ఇక -పెళ్లిచూపులు- వంటి బ్లాక్‌బస్టర్ హిట్‌తో ఓ ట్రెండ్ సెట్ చేసిన రీతు వర్మ.. అప్పట్నుంచీ గ్రేస్‌ఫుల్ పెర్ఫార్మెన్సెస్ ఇస్తూ వస్తున్నారు. టూ టౌన్, నిన్ను కోరి వంటి విజయాల తర్వాత ప్రస్తుతం -భారతవర్ష-వంటి భారీ ప్రాజెక్టలలో నటించారు.తనదైన నటన- సహజమైన అందంతో తెలుగు తెరపై ప్రత్యేక స్థానం సంపాదించుకున్న ఈషా రెబ్బ.. ఓం శాంతి శాంతి శాంతిహి అనే చిత్రంలో నటించడమే గాక 3 రోజెస్ అనే వెబ్ సిరీస్ లోను నటించారు. తదుపరి వస్తా నీ వెనుక (రమేష్ వర్మ దర్శకత్వం) చిత్రంలో నటించారు. ఈ ఏడాది డిసెంబర్ లో ఈ చిత్రం విడుదల కానుంది. అలాగేటైటిల్ లేని విక్రమ్ ప్రభు ప్రాజెక్ట్ ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ దశలో ఉంది. ఆయిరం జెన్మంగల్ (దర్శకుడు ఎజిల్) -- డిసెంబర్ లో విడుదల కానుంది. కంటెంట్ ఓరియంటెడ్ చిత్రాలు.. వెబ్ సిరీస్‌ల ద్వారా విపరీతమైన పాపులారిటీ తెచ్చుకున్న కామాక్షి భాస్కర్ల, తన డీప్ పెర్ఫార్మెన్సెస్‌తో మంచి నటిగా గుర్తింపు పొందారు. ఇటీవల విడుదలైన అగధ చిత్రంతోను కామాక్షి పేరు మార్మోగింది. తనదైన ఫియర్‌లెస్ యాటిట్యూడ్ తో ఆకట్టుకోవడం ఈ భామ ప్రత్యేకత.బిగ్‌బాస్ ద్వారా వెలుగులోకి వచ్చి... గ్లామర్ పాత్రలతో పాటు సోషల్ మీడియాలోనూ ఎప్పుడూ ట్రెండింగ్‌లో ఉండే దివి వద్యత పలు చిత్రాలలో కీలక పాత్రలు పోషిస్తూ తన కెరీర్‌ను మలుచుకుంటున్నారు. యూత్ ఫుల్ లవ్ స్టోరీలు .. డిజిటల్ కంటెంట్‌తో మంచి ఫాలోయింగ్ సంపాదించుకున్న శ్రీ గౌరి ప్రియ, వరుస ప్రాజెక్టలతో టాలీవుడ్‌లో తనకంటూ ఒక మార్క్ క్రియేట్ చేసుకుంటున్నారు. -పెదకాపు 1- వంటి చిత్రాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చి తన అభినయంతో ఆకట్టుకున్న శివానీ నాగరం ప్రస్తుతం కొన్ని క్రేజీ ప్రాజెక్టలలో ఆఫర్లు దక్కించుకుంటూ కెరీర్‌లో ముందుకు వెళ్తున్నారు. మరోవైపు ఫెమినా మిస్ ఇండియా వరల్డ్ కిరీటాన్ని దక్కించుకున్న తెలుగమ్మాయి మానస వారణాసి గ్లామర్ ప్రపంచంలో తన అందచందాలతో పాటు సోషల్ రెస్పాన్సిబిలిటీ కార్యకలాపాలతోనూ అందరి దృష్టిని ఆకర్షిస్తున్నారు.

Printed By Published By Gantyada Apparao On Behalf Of Gantyada Apparao, Printed At Sri Sai Ganga Printers And Publications D.No: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Prakasam, Andhra Pradesh - 523001 And Published At published at D V RAO, FLAT NO: 402, VIGNESWARA PRANATHI REDDY TOWERS, OPP. BHARAT PETROLBUNK, VIDYANAGAR, TIRUPATI Dist.,editor GANTYADA APPARAO. PRGI Registration No. "APTEL/25/A4409" e-mail :editorpenpower@gmail.com, Mobile: 9059465965